# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 52 | శనివారం 22-02-2025 | పేజీలు : 12 | వెల-6




## మెయిన్స్ పరీక్షను ఆపేయండి

**గ్రూప్-2 కేసులో సింగిల్ జడ్జి ఉత్తర్వులపై ధర్మాసనం ముందు అప్పీలు**

**రోస్టర్‌లో మార్పుల తర్వాతే పరీక్ష పెట్టాలి**

**హైదరాబాద్‌లో గ్రూపు-2 అభ్యర్థుల ఆందోళన**



గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను నిలుపుదల చేసేందుకు నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టు ధర్మాసనం వద్ద అప్పీలు దాఖలైంది. విశాఖకు చెందిన ఎం.పార్ధసారథి ఈ అప్పీల్ వేశారు. గ్రూప్-2 పోస్టుల భర్తీకోసం 2023 డిసెంబరు 7న ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందనే విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని అప్పీల్‌లో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు-2 మెయిన్స్ పరీక్షను నిలుపుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

2లో





# తేల్చకపోతే.. ముంచేస్తారు!

విశాఖ జిల్లా మధురవాడలో ఎప్పుడో 18 ఏళ్ల కిందట రాజీవ్ స్వగృహ ప్రాజెక్టుకు 48 ఎకరాల భూమి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కూడా పూర్తయింది. రాజీవ్ స్వగృహ కింద ప్లాట్‌లు కొనుగోలు చేసినవారు సర్కారుకు రూపాయి కూడా బాకీలేరు. చెల్లింపులు పూర్తయ్యాక ఎన్‌ఓసీలు తీసుకున్నారు. అయినా రెవెన్యూ అధికారులు రీ సర్వేలో ఆ భూమిని 22(ఏ)లో చేర్చారు. ఇది అన్యాయమని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియానే చెబుతున్నారు. తక్షణమే ఆ భూమిని 22(ఏ) నుంచి తొలగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అయినా ఏం ఉపయోగం? రెవెన్యూ శాఖ స్పందిస్తే కదా!

వివరాలు 2లో

**నాడు జగన్ సర్కారు 'రీ సర్వే' తప్పులు..**

**నేడు కూటమి ప్రభుత్వానికి తిప్పలు**

**రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా భూసమస్యలే**

**పరిష్కారానికి కూటమి సర్కారు సకల యత్నాలు**

**గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**లక్షల సంఖ్యలో వెల్లువెత్తిన ఫిర్యాదులు**

**పరిష్కారంలో అధికారుల అలసత్వం**

**కొన్నిచోట్ల కాసుల కోసం కొర్రీలు**

**కొత్త చిక్కులూ తెస్తున్న రెవెన్యూ సిబ్బంది**

**సమస్యల పరిష్కారంలో మందగమనం**

**ప్రభుత్వంపై ప్రభావం చూపే ప్రమాదం**

**రెవెన్యూ శాఖను సంస్కరించాల్సిందే!**

**సమూల మార్పులు తేవాలంటున్న నిపుణులు**

## డాక్టర్ రాగదీపికకు హృదయపూర్వక అభినందనలు: సీఎం చంద్రబాబు

**ఖగోళ భౌతికశాస్త్రంలో డాక్టర్ రాగదీపిక అద్భుత ఆవిష్కరణ**

**రాగదీపిక గుంటూరు జిల్లా తెనాలి ముద్దుబిడ్డ అని చంద్రబాబు వెల్లడి**

**ప్రపంచ వేదికపై సత్తా చాటారని కితాబు**



భారత సంతతికి చెందిన ప్రఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ పుచ్చా రాగదీపికను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. అనంత విశ్వంలోని కృష? బిలాల గురించి డాక్టర్ రాగదీపిక సంచలన ఆవిష్కరణలు చేశారని, అందుకు గాను ఆమెకు హ ృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని వివరించారు. రాగదీపిక గుంటూరు జిల్లా తెనాలి ముద్దుబిడ్డ అని చంద్రబాబు వెల్లడించారు. ప్రపంచ వేదికపై తమదైన ముద్ర వేసిన తెలుగు మహిళల సరసన ఇప్పుడు ఆమె కూడా చేరారని కొనియాడారు. అపారమైన ద్రవ్యరాశి కేంద్రాలైన కృష? బిలాలు, మరగుజ్జు గెలాక్సీల అతి పెద్ద నమూనాను రాగదీపిక తన పరిశోధన ద్వారా గుర్తించారని చంద్రబాబు వివరించారు. ఇది ఖగోళ భౌతికశాస్త్రంలో ఒక మైలురాయి అనదగ్గ ఘట్టం అని అభివరి?ంచారు.డాక్టర్ పుచ్చా రాగదీపిక, ఆమె బ ృందం మరిన్ని ఆవిష్కరణలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?: షర్మిల




గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.

**గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై షర్మిల స్పందన**

**రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాలంటూ అభ్యర్థుల డిమాండ్**

-మిగతా2లో

**ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్న షర్మిల**

## నెల్లూరు జిల్లాలో ఎయిర్ పోర్టు.... భూములు పరిశీలించిన టీడీపీ నేతలు

ఏపీలో కొత్తగా ఏడు విమానాశ్రయాలు నిర్మిస్తున్నామని, వాటిలో నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్ పోర్టు కూడా ఉందని సీఎం చంద్రబాబు ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో దగదర్తి విమానాశ్రయం భూములను టీడీపీ నేతలు పరిశీలించారు. ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యే కావ్య క ృషా?రెడ్డి దగదర్తి విమానాశ్రయ ప్రాంతంలో పర్యటించారు. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందరరేగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, 2027 నాటికి దగదర్తి విమానాశ్రయం పూర్తి చేసేందుకు క ృషి చేస్తామని చెప్పారు. భూములకు సంబంధించి రైతులకు పరిహారం చెల్లించే అంశంపై చర్చించామని వెల్లడించారు. 1,379 ఎకరాల్లో ఎయిర్ పోర్టు నిర్మించనున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 669 ఎకరాల భూమి సేకరించడం జరిగిందని, మరో 710 ఎకాలు సేకరించాల్సి ఉందని వేమిరెడ్డి వివరించారు.దగదర్తి విమానాశ్రయం ద్వారా ప్యాసింజర్, సరుకు రవాణా సేవలకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో రెండు పోర్టులు ఉన్నందున ఎగుమతులు, దిగుమతులకు మరింత అనుకూలతలు ఉన్నాయని తెలిపారు. దగదర్తి ప్రాంతం పరిశ్రమల హబ్ గా అభివ ృద్ధి చెందుతుందని అన్నారు.



**ఏపీలో కొత్తగా ఏడు విమానాశ్రయాల నిర్మాణం**

**నెల్లూరు జిల్లాలో దగదర్తి వద్ద ఎయిర్ పోర్టు**

**ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి భూములు పరిశీలించిన నేతలు**



# వర్సిటీల విభజన ఇంకెప్పుడు?

**హైదరాబాద్‌లోనే ఓపెన్ వర్సిటీ, తెలుగు విశ్వవిద్యాలయం**

**రాష్ట్రం విడిపోయి పదేళ్లు దాటినా తేలని పంచాయితీ**

**ఏపీలోని స్టడీ సర్కిళ్లకు సేవలు ఆపేసిన ఓపెన్ వర్సిటీ**

**ఈ ఏడాది రాష్ట్ర విద్యార్థులకు దూర విద్య అడ్మిషన్లు బంద్**

**జీతాల బిల్లులూ పంపని ఓపెన్ వర్సిటీ అధికారులు**

**రెణ్నెల్లుగా జీతాలు బంద్.. ఏపీ ఉన్నత విద్యామండలి లేఖ**

**జగన్ హయాంలో వర్సిటీల విభజనపై తీవ్ర నిర్లక్ష్యం**

**ప్రభుత్వం మారినా ఇప్పుడూ కనిపించని కదలిక**

2లో

రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటింది. ఉమ్మడి రాజధాని గడువు కూడా ముగిసింది. కానీ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విభజనపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ప్రభుత్వాలు మారుతున్నా ఈ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడంపై శ్రద్ధ కనిపించడం లేదు.

# తేల్చకపోతే.. ముంచేస్తారు!

రాష్ట్రంలో ఏ మూలకు.. ఏ జిల్లాకు వెళ్లినా భూ సమస్యలే. వందలు, వేలు కాదు.. ఏకంగా లక్షల్లో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రెవెన్యూ శాఖకు సంబంధించి ఏకంగా 3.80 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 70 శాతం జగన్ సర్కారు చేపట్టిన రీ సర్వే తర్వాత వచ్చిన సమస్యలు కాగా, అందులో సింహభాగం 22 (ఏ) జాబితాకు సంబంధించినవే. జగన్ సర్కారు చేసిన తప్పులు సరిదిద్దాల్సిన భారం కూటమి ప్రభుత్వంపై పడింది. అయితే ఫిర్యాదులు గుట్టల్లా పేరుకుపోతున్నాయే కానీ పరిష్కారం కావడం లేదు. కూటమి సర్కారు తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఎంతో ఆశతో ఎదురు చూసిన రైతులు, స్థలాల యజమానులకు నిరాశే ఎదురవుతోంది. సమస్యలను సరిదిద్దాల్సిన రెవెన్యూ అధికారులే వాటికి కారణమవుతున్నారు. అధికారుల అవినీతి, అలసత్వంతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంత ృప్తి పెరిగే ప్రమాదం ఉంది. సర్కారు మేల్కోకపోతే నష్టం తప్పదని రెవెన్యూ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సర్కారు, రెవెన్యూ తలోదారి** రెవెన్యూకు సంబంధించి ఎన్నో ఏళ్లుగా వివాదాలు ఉండగా, జగన్ సర్కారు చేపట్టిన రీ సర్వే తర్వాతే ఏకంగా లక్షల సంఖ్యలో పెరిగిపోయాయి. నివాస స్థలాలను, రైతుల భూములను నిషేధ జాబితా 22 (ఏ)లో చేర్చడం.. పట్టా భూములను వెబ్‌ల్యాండ్‌ల్లో మాయంచేయడం.. ఎన్నో ఏళ్ల నుంచి రైతులకు ఉన్న భూములను ప్రభుత్వ ఆస్తులుగా చూపడం.. వ్యక్తుల పేరు మీద ఇష్టానుసారం భూరికార్డులు మార్చడం... ఇలా ఎన్నోతప్పులు జరిగాయి. కూటమి సర్కారు ఏర్పడిన తర్వాత పేదలు, సామాన్య రైతుల భూవివాదాలను పరిష్కరించి మేలు చేద్దామని క ృతనిశ్చయంతో ఉంది. కానీ సర్కారుది ఓ దారి అయితే రెవెన్యూశాఖది మరోదారి అన్నట్టుగా పరిస్థితి ఉంది. ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా సర్కారు ముందుకు సాగుతుంటే... వాటిని అడ్డంపెట్టుకొని మరిన్ని అక్రమాలకు తెరలేపుదామన్నట్టుగా కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీంతో భూవివాదాల పరిష్కారం కాగితాలకే పరిమితమవుతోంది. రీ సర్వేకు ముందు, తర్వాత, కూటమి సర్కారు వచ్చాక కూడా అధికారుల తీరు మారడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జగన్ హయాంలో రెవెన్యూలో పెంచిపోషించిన అవినీతి, అక్రమాలు ఇంకా కొనసాగుతున్నాయి. రీసర్వే జరిగిన గ్రామాల్లో సభలు, రెవెన్యూ సదస్సులతో పాటు ప్రభుత్వానికి రెవెన్యూకు సంబంధించి 3.80 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 80 శాతం సమస్యలు పరిష్కరించిన ట్లుగా రెవెన్యూ శాఖ లెక్కలు చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. జిల్లాల పర్యటనలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియాకు ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సమస్యలను పరిష్కరించామని, ఆడిట్ చేశామని సర్కారు అంటోంది. నిజమే అయితే అవే సమస్యలు మళ్లీ ఎందుకు వస్తున్నాయి? అంటే... రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధిగా, నిజాయితీగా భూ వివాదాలను పరిష్కరించకపోవడమే కారణం. అధికారులు మాటలు చెబుతున్నారు తప్ప ఆచరణలో పరిష్కారం చూపడం లేద ని కూటమి పార్టీల నేతలే అంటున్నారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో ప్రభుత్వం సభలు, రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. భూ రికార్డుల పున:పరిశీలన చేయించింది. అయినా తప్పులు ఉన్నాయంటే లోపం రెవెన్యూ శాఖలోనే ఉందని నిపుణులు చెబుతున్నారు. శాఖలో తగినంత సిబ్బంది అంటే... రెగ్యులర్ తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, సర్వేయర్‌లు లేకపోగా.. ఉన్నవారిలో కూడా కొందరు సమస్యల పరిష్కారాన్ని ఆదాయవనరుగా మార్చుకుంటున్నారు.

**తప్పు చేసినా చర్యలు ఉండవా?** రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఎలా ఉందో చెప్పడానికి తాజాగా విశాఖ కేంద్రంగా వెలుగుచూసిన ఉదంతమే నిదర్శనం. రెవెన్యూశాఖ పరువు మరింత తీసేలా.. ఓ రిటైర్డ్ తహశీల్దార్ పేరిట ఏకంగా 460 ఎకరాల భూమిని రాయడం సంచలనం స ృష్టిస్తోంది. రీసర్వే తర్వాతా అదే తప్పు కొనసాగించారు. సాధారణంగా 60ఎకరాలకు మించి ఏ వక్తి పేరిటా భూమి ఉండటానికి వీల్లేదు. అలాంటి ది ఒక్కరిపై 460 ఎకరాలు నమోదు చేయడం, అధికారులు గుడ్డిగా వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో పొందుపరచడం రెవెన్యూ పనితీరుకు మచ్చుతునక. తహశీల్దార్‌గా పనిచేసి రిటైర్డయిన వ్యక్తి పేరిట పెద్దఎత్తున భూమిని రికార్డు చేయడం రెవెన్యూకే చెల్లింది. అధికారులు తలుచుకుంటే ఎవరి పేరు మీద ఎంత భూమిని అయినా నమోదు చేస్తారని నిరూపించారు. ఈ తప్పు బయటపడ్డా సర్కారు ఏ చర్య తీసుకోలేదు. దీంతో అధికారులు దర్జాగా తమ తప్పును సమర్థించుకుంటున్నారు. సాంకేతిక పొరపాటే తప్ప ఎలాంటి దురుద్దేశం లేదని చెబుతున్నారు. శిక్షలు ఉండవు కాబట్టి ఏమైనా చెప్పగలరు. భవిష్యత్తులో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరిట రాసినా ఏ చర్యా ఉండదన్నమాట శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో పురుషోత్తంనగర్ కాలనీ ఉంది. ఇందులో శ్రీరామక ృష? ప్రభుత్వ ఉద్యోగుల సహకార గ ృహ నిర్మాణ సొసైటీ 1976 నుంచే పని చేస్తోంది. అక్కడ స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నవారు ప్రభుత్వానికి రూపాయి బాకీలేరు. ఎన్‌ఓసీలు కూడా పొందారు. ఇప్పుడు ఈ సొసైటీ పరిధిలో నివాస సముదాయాలున్న 55 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు రాళ్లగుట్టగా చూపిస్తూ నిషేధ జాబితాలో చేర్చారు. ఇదెక్కడి అరాచకం? అని రెవెన్యూ నిపుణులు, ప్రజలు, కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడ ఇల్లు అమ్మడం, కొనడం అసాధ్యంగా మారింది. ఈ ఘోరమైన తప్పిదానికి బాధ్యులెవరు? ఆ భూమిని నిషేధ జాబితా నుంచి తొలగించాలని కాలనీవాసులు రె వెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు.

**రెవెన్యూ శాఖను సంస్కరించాలి** రెవెన్యూ శాఖలో సమూల సంస్కరణలు తీసుకొస్తేనే రైతులకు మేలు జరుగుతుంది. ఏ శాఖలోనూ అధికారులకు లేని అధికారాలు ఒక్క రెవెన్యూలోనే ఉన్నాయి. వాటితో ప్రజలకు మంచి చేయవచ్చు. ఎలాంటి సమస్యను అయినా పరిష్కరించవచ్చు. కానీ కొందరు ఆ అధికారాలను దుర్వినియోగం చేసి సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. సమస్యల పరిష్కారానికి చేసే రీ సర్వే తర్వాత లక్షలాది మందికి కొత్త సమస్యలు తీసుకొచ్చారు. దీన్నిబట్టి రెవెన్యూ, సర్వే వాళ్లు క్షేత్రస్థాయిలో ఏం చేసి ఉంటారో ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ఇప్పుడు సమస్యల పరిష్కారం కూడా సజావుగా సాగడం లేదు. రెవెన్యూ వ్యవస్థను సమూలంగా సంస్కరించాలి. గ్రామం నుంచి మండల స్థాయి వరకు అధికారులకు జవాబుదారీతనం తీసుకురావాలి. అవినీతి, అక్రమాలు, అడ్డగోలు తప్పులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయన్న భయం కలిగించాలి. అపరిమితమైన అధికారాలు తొలగించాలి. నిరంతరం ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ ఉండాలి. అప్పుడే రెవెన్యూ శాఖ పనితీరులో మార్పు వస్తుంది.

**– రిటైర్డ్ అధికారి, రెవెన్యూ చట్టాల నిపుణుడు రామయ్య**

**రీ సర్వే తప్పుల పరిష్కారం ఏదీ?** రీ సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నామని ప్రభుత్వం చెబుతోంది. రెవెన్యూ అధికారులు బాగా కష్టపడుతున్నారని ఆ శాఖ నివేదిస్తోంది. కానీ ఆచరణలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి. పరిష్కారం కాగితాల్లోనే తప్ప రైతులకు న్యాయం జరగడం లేదు. ఏళ్ల నాటి ప్రైవేటు భూములను కూడా రీ సర్వే తర్వాత ప్రభుత్వ ఆస్తులుగా పేర్కొంటూ రికార్డులు మార్చేశారు. ఆ తర్వాత వాటిని నిషేధ జాబితాలో చేర్చారు. దీంతో ఆ భూముల యజమానులు లబోదిబోమంటున్నారు. ఇదెక్కడి రెవెన్యూ అరాచకమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మచ్చుకు కొన్ని ఉదంతాలు....

**వెబ్‌ల్యాండ్‌లో భూమి మాయం** శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం కొత్తకుంకాం రెవెన్యూ విలేజ్ పరిధిలోని కొండకుంకాంలో ఓ రైతుకు సర్వే నెంబర్ 12-9లో 45 సెంట్ల భూమి ఉంది. రీ సర్వే తర్వాత వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో నుంచి ఆ భూమిని తీసేశారు. ఆ గ్రామంలో రీ సర్వే పూర్తయిన ట్లుగా 13 నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ సర్వేకు ముందు రైతుకు నోటీసు ఇవ్వలేదు. సర్వే చేస్తున్నట్టు సమాచారం ఇవ్వలేదు. ఆ భూమిని మాయం చేసిన రెవెన్యూ అధికారులు ఇదే గ్రామంలో అనధికారిక మ్యుటేషన్‌లు లెక్కలేనన్ని చేశారు. రైతుల ఫిర్యాదులపై అధికారులు స్పందించడం లేదు.

**విస్తీర?ంలో తేడాలు** కాకినాడ జిల్లా కరప మండలం ఎండమూరు రెవెన్యూ గ్రామంలో ఓ రైతుకు 1 ఎకరా 50 సెంట్ల పట్టా భూమి ఉంది. భూముల సర్వే సమయంలో రైతుకు నోటీసు ఇవ్వలేదు. కనీసం సర్వే చేస్తున్నామన్న సమాచారం కూడా ఇవ్వలేదు. సొంతంగా సర్వే చేసి రికార్డు మార్చారు. ఇప్పుడు ఆ రైతుకు 1 ఎకరా 20 సెంట్లు మాత్రమే ఉన్నట్లు రికార్డు చేశారు. ఆ రైతుకు చెందిన 30 సెంట్ల భూమి ఎక్కడికి వెళ్లినట్లు? దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించడం లేదు. ఈ గ్రామంలో 60 శాతం మంది రైతులు రీ సర్వే అనంతరం విస్తీర?ంలో ఇలా తేడాలు ఎదుర్కొంటున్నవారే ఉన్నారు. కానీ గ్రామంలో ఏ సమస్యా లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

**పట్టా భూమి... ప్రభుత్వ భూమిగా** ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామంలో గోరంట్ల వెంకటస్వామి అనే రైతు పేరిట 80 సెంట్ల పొలం ఉంది. వారసత్వంగా తండ్రి నుంచి వచ్చిన భూమి అది. గత 60 ఏళు ్లగా ఆయన సాగులోనే ఉంది. పట్టా కూడా ఉంది. వెంకటస్వామి మరణానంతరం భూమిని ఆయన భార్య క ృష?కుమారి పేరిట రికార్డు మార్చాలి. వెంకటస్వామి వారసులు ఇదే విషయంపై రెవె న్యూ అధికారులకు దరఖాస్తు ఇచ్చారు. అయితే దాన్ని ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో మార్చారు. రైతు పేరిట పట్టా ఉన్న భూమిని ప్రభుత్వ భూమిగా ఎప్పుడు మార్చారు? రైతుకు ఎందుకు నోటీసు ఇవ్వలేదో అధికారులు బదులివ్వడం లేదు. ప్రస్తుతం ఈ భూమిని అసైన్డ్‌గా చూపిస్తున్నారు. అంటే రెవెన్యూ అధికారులు తలుచుకుంటే ఏ భూమిని అయినా ఇష్టానుసారం మార్చేస్తారనడానికి ఇదే నిదర్శనం. ఇప్పుడు ఆ కుటుంబం ఏం చేయాలో దిక్కుతోచడం లేదు.

**పేద రైతులు విలవిల** నెల్లూరు జిల్లా కలువాయి మండలం మాదన్నగారిపల్లె రెవెన్యూ గ్రామంలోని రామన్నగారిపల్లెలో 1986లో 465 ఎకరాల భూమిని పేదలకు అసైన్ చేశారు. వాటిని పేదలు సాగు చేసుకుంటున్నారు. బావుల తవ్వకానికి సంబంధించిన జీవన్‌ధార, ఎన్టీఆర్ జలసిరి వంటి పథకాలను అమలు చేశారు. అయితే రీ సర్వే సందరరేగా ఆ భూముల కేటాయింపు చెల్లదని చావుకబురు చల్లగా చెప్పారు. అప్పట్లో అసైన్ చేసిన డీఫామ్ పట్టా రిజిస్టర్‌లో తహశీల్దార్ సంతకం చేయలేదని ఇప్పుడు చెబుతున్నారు. ఇదెక్కడి రూలో రెవెన్యూ అధికారులు చెప్పడం లేదు. ఇదే పంచాయతీలో సర్వే నెంబర్ 331లో రైతులకు అసైన్ చేసిన భూములతో పాటు రెవెన్యూ, అటవీ భూములు కూడా ఉన్నాయి. అయితే రైతుల భూములను సర్వే, సబ్ డివిజన్ చేయలేదు. రీ సర్వే తర్వాత ఈ సర్వే నంబర్‌లోని రైతుల భూములను కూడా మొత్తం అటవీ భూమిగా నమోదు చేశారు. ఇదీ రెవెన్యూ అధికారులు చేసిన ఘోర తప్పిదం. దీంతో రైతులు అల్లాడిపోతున్నారు.

## నేటి మంచి మాట..

ఈ ప్రపంచం చాలా ఇబ్బందులను ఎదుర్కొంటుంది దానికి గల కారణం అశాంతిని రగిలించే చెడ్డ వ్యక్తులు కాదు.. మంచి వ్యక్తుల మౌనం.

పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## మెయిన్స్ పరీక్షను ఆపేయండి

కాగా, రోస్టర్ విధానంలో మార్పులు చేసేవరకు గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించవద్దని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని పలు కోచింగ్ సెంటర్ల వద్ద రోడ్డుపై బైఠాయించారు. జీవో 77 ప్రకారం రోస్టర్‌ను సరిచేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. కాగా, గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పరీక్షల తర్వాత అభ్యర్థుల నుంచి ప్రాధాన్యతలు** గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు ఈ ప్రక్రియ చేపడతామని పేర్కొంది. పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుంది.

**అభ్యర్థులతో చర్చించండి: షర్మిల** రోస్టర్ విధానంలో తప్పులపై ఆందోళన చేస్తున్న గ్రూప్-2 మెయిన్ అభ్యర్థులతో ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. రోస్టర్‌లో తప్పులను సవరించాలని శుక్రవారం 'ఎక్స్' వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. రోస్టర్‌లో తప్పులు దొర్లాయని న్యాయస్థానంలో అడ్వకేట్ జనరల్ అంగీకరించారని గుర్తుచేశారు.

**చర్యలు తీసుకుంటాం: మంత్రి లోకేశ్** గ్రూప్-2 అభ్యర్థులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. 'పరీక్షలు వాయిదా వేయాలని గ్రూప్-2 అభ్యర్థుల నుంచి అనేక వినతులు వచ్చాయి. వారి ఆవేదనను అర్థం చేసుకోగలను. మా న్యాయ బ ృందాలతో చర్చించి, సమస్య పరిష్కారానికి ఉన్న అన్ని మార్గాల ద్వారా చర్యలు చేపడతాం' అని మంత్రి పేర్కొన్నారు.

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?: షర్మిల

"న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝార?ండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

# వర్సిటీల విభజన ఇంకెప్పుడు?

విభజన జరిగాక మొదటి ఐదేళ్లు ప్రభుత్వ సంస్థల విభజన ప్రక్రియ సంక్లిష్టంగా ఉంది. అనంతరం విభజనకు అవకాశమున్నా వైసీపీ ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా గాలికొదిలేసింది. నాటి తెలంగాణ ప్రభుత్వంతో చెట్టపట్టాలేసుకుని తిరిగిన జగన్ యూనివర్సిటీల విభజనను ఏమాత్రం పట్టించుకోలేదు. ఎన్నికల ముందు ఓట్ల కోసం ఓపెన్ యూనివర్సిటీని తిరుపతిలో ఏర్పాటు చేయాలని హడావుడిగా నిర?యం తీసుకున్నా అది అక్కడే ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చినా వర్సిటీల విభజన విషయంలో తీరు మారలేదు. దీంతో ఈ రెండు యూనివర్సిటీలు రాష్ట్రంలో ఎప్పుడు ఏర్పాటవుతాయో అర్థంకాని అయోమయ పరిస్థితి.

**ఇంకా ఉమ్మడిగానే...** రాష్ట్ర విభజన జరిగి దశాబ్దకాలం దాటినా ఇప్పటికీ అనేక ప్రభుత్వ సంస్థల విభజన పూర్తికాలేదు. ఆస్తుల విషయంలో ఏర్పడిన న్యాయ వివాదాల కారణం గా ఉమ్మడిగానే ఉన్నాయి. అయితే రెండు రాష్ట్రాల మధ్య ఉమ్మడి సేవలు అందించడం కష్టమని భావించి చాలా సంస్థలు అనధికారికంగా విడిపోయాయి. ఉదాహరణకు విభజన జరగకపోయినా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, ఉన్నత విద్యామండలి వంటి వాటికి రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు సొంతంగా కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభించాయి. కానీ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉమ్మడిగా కొనసాగుతున్నాయి. ఏపీలో ఓపెన్ వర్సిటీకి 76 స్టడీ సర్కిళ్లు ఉన్నాయి. తెలుగు విశ్వవిద్యాలయానికి రాజమండ్రి, శ్రీశైలం, కూచిపూడిలో కేంద్రాలు ఉన్నాయి. వీటిలో విద్యార్థుల సంఖ్య స్వల్పంగానే ఉంది. కానీ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చదివే విద్యార్థులు ఏపీలో సుమారు 30వేల మంది ఉన్నారు. కాగా ఉమ్మడి రాజధాని కాల పరిమితి ముగిసిందనే కారణం చూపుతూ హైదరాబాద్‌లోని ఓపెన్ యూనివర్సిటీ ఈ ఏడాది నుంచి ఏపీలోని స్టడీ సర్కిళ్లకు సేవలు ఆపేసింది.

**ఆగిన అడ్మిషన్లు, జీతాలు** దూర విద్య ద్వారా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఏటా జూన్, జనవరి నెలల్లో అడ్మిషన్లు చేపడతారు. కానీ ఈ ఏడాది నుంచి ఏపీలోని స్టడీ సర్కిళ్లకు ఓపెన్ యూనివర్సిటీ సేవలు నిలిపివేయడంతో కొత్తగా విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వలేదు. ఏపీలోని స్టడీ సర్కిళ్ల ద్వారా చదివే విద్యార్థులు ఏటా దాదాపు రూ.16 కోట్ల ఫీజులు యూనివర్సిటీకి చెల్లిస్తున్నారు. ఆ ఫీజులు తీసుకుంటున్న యూనివర్సిటీ.. స్టడీ సర్కిళ్లు ఏపీలో ఉన్నందున అక్కడి ఉద్యోగులకు జీతాలు ఇవ్వబోమని గతంలోనూ మెలిక పెట్టింది. దీంతో ఉద్యోగుల జీతాల బిల్లులు జనరేట్ చేసి పంపితే ఏపీ ప్రభుత్వమే ఇక్కడి ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తోంది. ఇప్పుడు వర్సిటీ సేవలు ఆపేసినందున జీతాల బిల్లులు కూడా పంపబోమంటూ అక్కడి అధికారులు అడ్డం తిరిగారు. దీంతో రెండు నెలలుగా ఏపీలోని స్టడీ సెంటర్లలో ఉద్యోగుల జీతాలు ఆగిపోయాయి. జీతాల చెల్లింపులకు బిల్లులు పంపాలంటూ సోమవారం ఏపీ ఉన్నత విద్యామండలి... అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి లేఖ రాసింది.

**జగన్ సర్కారు నిర్లక్ష్యం** రాష్ట్ర విభజన అనంతరం తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత లోపించింది. అప్పటి టీడీపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలకు అన్ని విషయాల్లోనూ వివాదాలు ఏర్పడ్డాయి. దీంతో అప్పట్లో ఉమ్మడి సంస్థల విభజన ముందుకు కదల్లేదు. అనంతరం ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో విభజన సమస్యలు కొలిక్కి వస్తాయని అందరూ ఊహించారు. ప్రభుత్వాల పరంగానూ, వ్యక్తిగతంగానూ వైసీపీ, టీఆర్ఎస్ సర్కార్లు, నాటి సీఎంలు జగన్, కేసీఆర్ సన్నిహితంగా మెలిగారు. ఆ సమయంలో ప్రభుత్వ సంస్థల విభజనకు మంచి అవకాశం ఏర్పడినా జగన్ సద్వినియోగం చేసుకోకుండా నిర్లక్ష్యం చేశారు. ఎంతసేపూ వ్యక్తిగత అంశాలు తప్ప ఉమ్మడి ఆస్తుల విభజనను పట్టించుకోలేదు. పోనీ రాష్ట్రంలో వర్సిటీలను ఏర్పాటు చేయడంపైనా ద ృష్టి పెట్టలేదు. దీనిపై విమర్శలు తీవ్రం కావడంతో ఎన్నికలకు ముందు హడావిడిగా తిరుపతిలో ఓపెన్ యూనివర్సిటీని నెలకొల్పే ఫైలు పెట్టారు. సరిగ్గా ఎన్నికల కోడ్ విడుదలైన రోజునే షార్ట్ సర్క్యులేషన్ ద్వారా దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దానిపై ఆర్డినెన్స్ జారీకి అనుమతివ్వాలని ఈసీని కోరింది. ఈసీ అంగీకరించకపోవడంతో ఏర్పాటు ప్రక్రియ ఆగిపోయింది. కాగా, కూటమి ప్రభుత్వంలో అయినా యూనివర్సిటీల ఏర్పాటుకు నిర?యం తీసుకుంటారని ఆశించారు. హైదరాబాద్‌లోని ఓపెన్ వర్సిటీ ఏపీకి సేవలు నిలిపివేయడంతో తాత్కాలి కంగా నాగార్జున వర్సిటీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. కానీ, ఈ ప్రతిపాదనలపై ప్రభుత్వం స్పందించలేదు.

# వక్ఫ్ రక్షణ సమాజ భద్రత

### ఎస్ డి పి ఐ. ఎన్ పార్టీ భారీ బహిరంగ సభ

### వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దద్దరిల్లిన నంద్యాల

### వక్ఫ్ బిల్లును టిడిపి మరియు జేడీయూ ప్రభుత్వం వ్యతిరేకించాలని ధ్వజమెత్తిన ముస్లిం సమాజం



నంద్యాల జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 పల్లె వెలుగు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా లిఎస్ డి పి ఐ. ఆధ్వర్యంలో నంద్యాలలో భారీ బహిరంగ సభలినిర్వహించడం జరిగింది.లిఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న లిఎస్ డి పి ఐ. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ సాబ్ మాట్లాడుతూ, ఈ బిల్లు వక్ఫ్ బోర్డుల స్వయం ప్రతిపత్తిని ప్రమాదంలో పెట్టి, ముస్లిం సమాజం తమ ధార్మిక ఆస్తులపై స్వాధీనం కోల్పోవడం మరియు వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ఇతరులు జోక్యం చేసుకోవడంలో ఈ బిల్లు మార్గం చూపుతుందని హెచ్చరించారు.లిఎస్ డి పి ఐ. జాతీయ కమిటీ మెంబర్ ప్రొఫెసర్ సయ్యద సాదియ మాట్లాడుతూ ఈ బిల్లు వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు స్థానిక వక్ఫ్ బోర్డుల ప్రభావవంతమైన వ్యవహారాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. "వక్ఫ్ సవరణ బిల్ వక్ఫ్ ఆస్తుల స్వాతంత్రాన్ని మరియు ముస్లిం సమాజం హక్కులను ఈ బిల్లు నాశనం చేస్తుందని ఈ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని భారతదేశ ముస్లిం సమాజం ఏ మాత్రం సహించబోదని ప్రజల హక్కులను కాలరాసే ఎటువంటి వల్ల చట్టాలు వచ్చినా కూడా లిఎస్ డి పి ఐ. పార్టీ వ్యతిరేకిస్తుందని ఈ బిల్లును తిరస్కరించేంతవరకు మా పోరాటాలు మా నిరసనలు తెలుపుతామని బిజేపి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు సెక్యులర్ వాదులు, ఉలమాలు, మహిళలు, ప్రముఖులు , సమానత్వం కోరుకునే శాంతియుత వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని వక్ఫ్ బిల్లు కు వ్యతిరేకంగా వారి గళాన్ని ఎత్తారు.




# నవోదయం 2.0 కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

### జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అధికార బ ృందం

నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 22 (పల్లె వెలుగు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ అధికారి, నంద్యాల్ ఎస్. రవి కుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ స్టేషన్, నంద్యాల్ పరిధిలోని నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా పాణ్యం చెంచు కాలనీ కి చెందిన జయంపు చిన్నారి వద్ద 5 లీటర్ల సరాయిని స్వాధీనం చేసుకుని సదరు ముద్దాయిని అరెస్టు చేసి రేమండ్ కి పంపదమైనది. తదుపరి,పాణ్యం మండలం సుగలిమెట్ట గ్రామ పరిసరాలలో సారాయి బట్టిని మరియు 600 లీటర్ల బెల్లం ఊటను ద్వంశం చేయడమైనది. తదుపరి నవోదయం 2.0 కార్యక్రమములో భాగంగా సుగలిమెట్ట సర్పంచ్ దేవి బాయి ఆధ్వర్యం లో సారాయి నిర్మూలనకి సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించి, తదుపరి నవోదయం పంప్లెట్ లను గ్రామ ప్రజలకి పంచుతు సారాయి దుష్ప్రభావాలను, డ్రగ్స్ దుష్ప్రభావాలను తెలుపుతూ వాటికి దూరామ్గా ఉండాలని వాటికి సంబంధీచినటువంటి ఏ సమాచారము అయిన తెలుపాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కాల్ చేయవచ్చునని మరియు నంద్యాల్ ఎక్సైజ్ అధికారులమైనజిల్లా ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ అధికారి, నంద్యాల్ %-- 8008828467 %ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, నంద్యాల్- 9440902586 ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, నంద్యాల్- 7989409125 మాకు అయిన తెలుపవచ్చునని తెలుపడమైనది.లి



# సిఐడి కి నరసరావుపేట సాయి సాధన చిట్స్ మోసం కేసు

### కేసుని సీఐడీకి అప్పగిస్తునట్లు తెలిపిన జిల్లా ఎస్పి శ్రీనివాసరావు

పల్నాడు ప్రతినిధి :-ఫిబ్రవరి 22 (నంది పత్రిక) సిఐడి బ ృంద సభ్యులుగా బాపట్ల ఎస్పి తుషార్ డూడి,రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, మాచర్ల రూరల్ సిఐ హఫీజ్ బాషాలు. సుమారు 500 మంది ఖాతాదారులను మోసం చేసి గుంటూరు కోర్టులో లొంగిపోయిన సాయి సాధన యజమాని పాలడుగు పుల్లారావు

ప్రస్తుతం గుంటూరు జైలులో ఉన్న పాలడుగు పుల్లారావు న్యాయం చేయాలని నేడు విజయవాడలో హోంమంత్రి అనితని కలవనున్న బాధితులు.



# వలసలు వెళ్లకుండా పనులు కల్పించండి




**పనులు కల్పించకపోతే చర్యలు తప్పవు**

**గ్రామాలకు వెళ్లి పనులకు వచ్చేలా అవగాహన కల్పించండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు ....వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని, పనులు కల్పించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు.. శుక్రవారం ఉదయం ఉపాధి హామీ పథకం అమలు, హౌసింగ్ అంశాలపై ఏపిడి లు, ఎంపీడీఓ లు, ఏపివో లు, హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పనుల కోసం కూలీలు వలస వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పించాలని అధికారులను ఆదేశించారు..టెలి కానారేన్స్ లు, సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..ఒక వైపు వలసలు వెళుతుంటే జాతరలు, ఉత్సవాలు అని కారణాలు వెతుక్కుంటే అంగీకరించను అని కలెక్టర్ హెచ్చరించారు.. రోజుకు లక్ష మందికి పనులు కల్పించే లక్ష్యంతో పని చేయాలన్నారు..ప్రతి గ్రామ పంచాయతీ లో పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు..ఏ పంచాయతీలో అయినా పనులు జరగకపోతే వాటి వివరాలను ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు.. ఉపాధి పనులు కల్పించనందున వలసలు వెళుతున్నారని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, పనులు కల్పించకపోవడం వల్ల వలసలు వెళితే ఎంపీడీవో, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..గ్రామాలకు వెళ్లి పనులకు వచ్చేలా అవగాహన కల్పించాలని ఏపిడి లు, ఎంపీడీఓ లు, ఏపివో లను ఆదేశించారు.. గ్రామాల పర్యటన వివరాలతో వీరు టూర్ డైరీ లను కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు..పనులు కల్పించడంలో సి.బెలగల్, వెల్దుర్తి, పత్తికొండ, ఎమ్మిగనూరు, దేవనకొండ, ఆదోని, తుగ్గలి, పెద్దకడబూరు, నందవరం, ఓర్వకల్లు, కౌతాళం, కోడుమూరు మండలాలు వెనుకబడ్డాయన్నారు...సంబంధిత మండలాల ఎంపిడిఓలు, ఏపివో లతో మాట్లాడుతూ ఫిబ్రవరి నెల చివరికి వచ్చినప్పటికీ కూడా ఇంకా 60 శాతం మాత్రమే పనులు కల్పించడం ఏంటని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు..రోజు వారీ, వారపు లక్ష్యాల సాధనలో వెనుకబడిన సందరరేగా పెద్ద కడుబూరు ఎంపిడిఓ, కౌతాళం ఏపీఓ కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు....నందవరం, కోసిగి, కర్నూలు, క ృష?గిరి, ఓర్వకల్లు, కౌతాళం, ఎమ్మిగనూరు, కల్లూరు మండలాల్లో జిల్లా యావరేజ్ కంటే తక్కువగా పనులు కల్పించారని, పురోగతి చూపించాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు.. ఆదోని మండలం ఇప్పటి వరకు 75 శాతం మాత్రమే పనులు కల్పించారని, అన్ని అంశాలలోనూ ఈ మండలం వెనుకబడి ఉందని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు... ఆదోని మండలానికి సంబంధించి ఫీల్డ్ కి వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు..మస్టర్ అప్డేషన్ లో కూడా పత్తికొండ, ఆస్పరి, ఓర్వకల్లు, మంత్రాలయం వెనుకబడి ఉన్నాయని, వీరి నుండి వివరణ కోరాలని, ఈ అంశంపై తనిఖీ చేసి నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు...ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని చెప్పమని, అయినప్పటికీ ఈ అంశంలో వెనుకబడి ఉన్నారని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు..75 కంటే ఎక్కువ పని దినాలు కల్పించిన వారి పై ద ృష్టి పెట్టి, 100 రోజులు పని దినాలు కల్పించిన వారి సంఖ్య పెరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. గోకులం నిర్మాణాల్లో పురోగతి బాగానే ఉందన్నారు.. కేవలం 30 రోజులు మాత్రమే ఉన్నాయని, పెండింగ్లో ఉన్న గోకులం లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్మిగనూరు, కర్నూలు క్లస్టర్ లలో గోకులం నిర్మాణాల పురోగతి బాగుందన్నారు.. సోక్ పిట్ లు 3 వేలు శాంక్షన్ చేస్తే కేవలం 270 మాత్రమే పూర్తి చేయడమేంటని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు.. పత్తికొండ, దేవనకొండ, గూడూరు, మంత్రాలయం, కౌతాళం, కోడుమూరు, సి బెలగల్ మండలాల్లో ఒకటి కూడా పూర్తి చేయలేదని, ఈ అంశంలో పురోగతి సాధించాలని కలెక్టర్ సంబంధిత మండలాల అధికారులను ఆదేశించారు..అలాగే ఫామ్ పాండ్ ల నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..



హౌసింగ్ కి సంబంధించి జనవరి నుండి ఇప్పటివరకు హౌసింగ్ నిర్మాణాల్లో పురోగతి బాగా సాధించామన్నారు..ఇళ్ళ నిర్మాణంలో 4200 లక్ష్యానికి 1900 ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. ఆదోని సబ్ డివిజన్ లో ఇళ్ళ నిర్మాణంలో పురోగతి బాగా సాధించారని, మిగిలిన సబ్ డివిజన్ లలో కూడా ఇదే విధంగా పురోగతి సాధించాలన్నారు.. కోడుమూరు, కర్నూలు, ఆలూరు, నందవరం, హొళగుంద, గూడూరు, ఆదోని, గోనెగండ్ల తదితర మండలాల్లో ఇళ్ళ నిర్మాణంలో పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి పొసెషన్ సర్టిఫికెట్లు, క్యాస్ట్ సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తహశీల్దార్ లను ఆదేశించారు.. రాష్ట్ర ప్రభుత్వం రూరల్ లో 3 సెంట్లు, అర్బన్ లో 2 సెంట్ల స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయన్నారు..హౌస్ సైట్స్ రీ వెరిఫికేషన్, లబ్ధిదారుల గుర్తింపుపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లను ఆదేశించారు.. టెలి కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డ్వామా పిడి వెంకట రమణయ్య, హౌసింగ్ పిడి అజయ్ కుమార్, మండల స్పెషల్ అధికార్లు, ఎంపిడిఓ లు,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు..

## ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవు

**ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1**

**మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2**

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

కర్నూలు, పల్లె వెలుగు.....ఈ నెల 23 న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్ -2 మెయిన్స్ రాత పరీక్ష సందరరేగా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతింపబడవని జాయింట్ కలెక్టర్ మరియు గ్రూప్- %××% పరీక్షల కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ డా.బి.నవ్య,శుక్రవారం నాడు ఒక ప్రకటన ద్వారా అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు..అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, టాబ్లెట్స్, ఐ ప్యాడ్స్,స్మార్ట్ వాచ్, డిజిటల్ వాచ్, కాల్కులేటర్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఏవీ తీసుకురాకూడదని జేసీ విజ్ఞప్తి చేశారు.. అనలాగ్ వాచ్ లు మాత్రమే అనుమతించబడతాయన్నారు..అభ్యర్థులు గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను కచ్చితంగా తీసుకురావాలని తెలిపారు. హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ ఫోటో ఐడి కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్ వంటివి) ను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు .

ఈనెల 23 వ తేదీన ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలకు సంబంధించి ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3గం.ల నుండి సా.5.30 గం.ల వరకు పేపర్-2 పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఉదయం జరిగే పరీక్షలకు 9.45 గంటల లోపు మధ్యాహ్నం జరిగే పరీక్షలకి 2.45 గంటల లోపు హాజరు కావాలని జేసీ తెలిపారు.. శారీరక వైకల్యం ఉన్నవారికి స్క్రైబ్ సౌకర్యం ఉందని, అందుకు సంబంధించి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ



సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ లేదా సివిల్ సర్జన్ లేదా మెడికల్ సూపరిండెంట్ నుండి పొందిన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని జేసీ తెలిపారు .అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సందేహాలు ఉంటే 08518-277305 నంబరుకు ఫోన్ చేసి నివ ృత్తి చేసుకోవచ్చని తెలిపారు.. ఈ నంబర్ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని జాయింట్ కలెక్టర్ సూచించారు..

## సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.



**సర్వేలు త్వరగా పూర్తి చేయండి.**

**స్వచ్ఛసర్వేక్షణలో ఉత్తమ ర్యాంకుకు కృషి చేయండి.**

**కమిషనర్ ఎన్.మౌర్య**

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 పల్లె వెలుగు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, స్వఛ్ సర్వేక్షణలో తిరుపతి ఉత్తమ ర్యాంకును సాధించేందుకు క ృషి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, కార్యదర్శులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులు, ప్రజల నుండి వచ్చిన పిర్యాదుల పరిష్కారం, స్వఛ్ సర్వేక్షన్, పారిశుధ్యం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా సచివాలయ కార్యదర్శులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వే లను సచివాలయ సిబ్బంది త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. స్వఛ్ సర్వేక్షణలో తిరుపతి నగరం ఉత్తమ ర్యాంకును సాధించేలా అందరూ క ృషి చేయాలని అన్నారు. రోడ్ల పైన గుంతలను త్వరగా పూడ్చాలని అన్నారు. నగరంలో గోడలకు పెయింటింగ్, డివైడర్ల మధ్యలో పూల మొక్కలు నాటడం వంటి సుందరీకరణ పనులు గడువులోపు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో వాటర్ ఫౌంటైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు, చెత్త లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా తీసుకెళ్ళే ప్రక్రియను అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలు నగరంలో ఎక్కడ ఉండకుండా తరలించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. హోమ్ కంపోస్టింగ్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.



తూకివాకం వద్ద గల చెత్త నిర్వహణ కేంద్రంలో అన్ని ప్లాంట్లు వందశాతం పనిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి మహాపాత్ర, ఏసిపి బాలాజి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ నరేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మస్తాన్, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ హాస్పిటలలో ఎక్సరే సాకర్యం కల్పించాలి

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ**

**-జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్**

వెలుగోడు . ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు. నంద్యాల జిల్లా వెలుగోడు మండలం లో వున్న ప్రభుత్వ హాస్పిటలో లక్షలాది రూపాయలు పోసి తీసుక వచ్చిన ఎక్సరే మిషన్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుక వచ్చి ప్రజల బాధలను తీర్చాలని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు.అనంతరం వెలుగోడు పట్టణంలోనీ ప్రభుత్వ హాస్పిటల్ లో సమస్యలు తీస్తవెసుకొని కూర్చున్నాయని వారు ఆరోపించారు రోగుల పట్ల సమన్యయంతో మెలగాలని అక్కడికి వచ్చే రోగులకు సరైన వైద్యం మందులు మాత్రలు అందజేయాలని వెలుగోడు పట్టణంలో ఏదయినా ప్రమాదం




సంబవించినప్పుడు ఎక్సరే కోసం నంద్యాల పట్టణం లేకపోతే ఆత్మకూరు పట్టణానికి వెళ్లి ప్రైవేట్ హాస్పిటలలో జోబులు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కనుక ఇక్కడి ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకొని అందుకు సంబందించిన టెక్నీషియల్ ను ఏర్పాటు చేసి ఎక్సరే సాకర్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని వారు డిమాండ్ చేశారు.



## మాతృభాష చాలా గొప్పది



బేతంచెర్ల ఫిబ్రవరి 21 పల్లె వెలుగు . ప్రపంచంలో అన్ని భాషలు గొప్పవే కానీ, మాత ృభాష ఇంకా గొప్పదని, మాత ృభాషను ప్రేమించాలని, జీవితంలో పైకి ఎదగాలంటే పరభాషలను కూడా నేర్చుకునే అవసరం ఎంతైనా ఉందని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఫర్హత్ జహాన్ అన్నారు. గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాత ృభాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్యాలు, కథలు, పాటలు, హాస్య నాటకాలు, జానపదాలు, పొడుపు కథలు తదితర అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నసీం, మారుతీ దేవి, శివ కుమార స్వామి, మురళి, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు రామ సుబ్బయ్య మరియు నాగేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మాత ృభాష దినోత్సవ వేడుకలు




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు మాత ృభాషా దినోత్సవం పురస్కరించుకొని అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం ఆధ్వర్యంలో స్థానిక ముల్లన్ పేట్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుర్ రహీం అధ్యక్షతన ఉర్దూ భాష దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగినాయి.ఈ సందరరేగా ఆకుమల రహీం మాట్లాడుతూ ఉర్దూ భాష మధురమైన భాష, ఉర్దూ భాష ఐక్యతకు నిదర్శనమని అన్నారు. నంద్యాలలో 2018 సంవత్సరంలో టిడిపి హాయంలోనే ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. ఏడు 7సంవత్సరాలు గడిచిన కానీ ఇప్పటివరకు ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ కు సొంత భవనం లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బాలాజీ కాంప్లెక్స్ లో గల వఖ్ేబోర్డు స్థలములో నిర్మించబడ్డ ఇఖ్రా భవనము గత ఏడు సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్నది. కావున వెంటనే ఉర్దూ విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యం గల ఇఖ్రా భవనములో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే బోధన తరగతులు నిర్వహించుటకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎల్ఎండి ఫరూక్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదులో మౌలానా అబుల్ కలాం ఆజాద్ సెంట్రల్ ఉర్దూ యూనివర్సిటీ మరియు కర్నూలు లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ చెందుతుందన్నారు.మాత ృభాషా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ లోగో లో ఉర్దూ భాష స్థానం కల్పించే, ప్రతి జిల్లాలో ఉర్దూ టాన్స్లేటర్ పోస్ట్ భర్తీ చేసే ప్రక్రి యను అమలు చేస్తూ రాష్ట్రంలో రెండో అధికార భాష ఉర్దూను పకడ్బందీగా ప్రణాళిక ప్రకారము అమలు చేయుటకు ప్రభుత్వ పాలకులు, సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.. ఈ సందరరేగా రాష్ట్రంలో ఉర్దూ భాష అభివ ృద్ధికి అమలు చేయా ల్సిన అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపు పొందిన విద్యార్థులకు అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం, ఇతర అతిధుల చేతుల మీదుగా బహుమతులు అంద జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై పోరాట కమిటీ జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, చిరు వ్యాపారుల సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రజా స్వయం పరిరక్షణ ఐక్యవేదిక సంస్కృత విభాగం జిల్లా కన్వీనర్ శివరామిరెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల కూలి రేట్ల నిధులను విడుదల చేయాలి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 .పల్లె వెలుగు :సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచి వెంటనే ఇవ్వాలని, 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను వెంటనే విడుదల చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండవ రోజు సివిల్ సప్లై గోడౌన్ హమాలీ కార్మికులు ఎమ్. ల్. యస్ పాయింట్ దగ్గర నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి గోపాల్, స్వాములు తో పాటు మరో ముప్పై ఐదు మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, యూనియన్ కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలిరెట్ల ను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన అమాలి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రతి ఒక్కరికి ప్రతినెల బియ్యం సరఫరా కావాలంటే రేయింబవళ్లు కష్టపడుతున్న కూలీల పట్ల ఇంత నిర్లక్ష్యం సరైంది కాదని అందరికీ బియ్యం సరఫరా చేసి కడుపు నింపుతున్న కూలీల పట్ల కడుపు నింపాల్సిన ప్రభుత్వం కడుపు మాడుస్తుందని పనిచేయండి అని నిమ్మకు నిరెత్తినట్లు నిర్లక్ష్యంగా ఉండడం సరైంది కాదని, ఇప్పటికే పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె ఈనెల 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అప్పటికి పరిష్కారం కాకపోతే మార్చి 7న విజయవాడలోని డిఎం కార్యాలయం ముట్టడి చేయడం జరుగుతుందని, అప్పటికి దిగి రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులంతా నిరవధిక సమ్మె కైనా దిగాల్సి వస్తుందని ప్రజల ఇబ్బందులు పడతారని ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకత వస్తుంది వెంటనే ప్రభుత్వం కళ్లు తెరిచి సివిల్ సప్లై హమాలీ కూలిరేట్లను పెంచి వెంటనే అమలు చేయాలని అన్నారు.

## సమస్యలు ఉంటే కాల్ చేయండి

కుప్పం పల్లె వెలుగు ( ఫిబ్రవరి 21) కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీ కాలువల శుభ్రం, తాగునీటి సరఫరా, సమస్యలు ఉంటే తనకు ఈ నెంబర్ కు 9849901049 కాల్ చేయాలని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు చెప్పిన వెంటనే పరిష్కరించడానికి క ృషి చేస్తామని కుప్పం కమిషనర్ తెలిపారు.



# పేదల నివాస గృహాలను కూల్చాలనుకోవడం దుర్మార్గం




## పేదలపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తే ఎర్రజెండా చూస్తూ ఊరుకోదు

## రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన ....సిపిఐ

**బద్వేల్ ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** : ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ నియోజకవర్గంలోని నిరుపేద ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం. మైనార్టీ. వర్గాలకు చెందిన ప్రజలు నిలువ నీడలేని స్థితిలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ భూముల నందు వేలాది మంది నిరాశ్రయులు నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తునారని అక్కడి ప్రజలకు ప్రభుత్వం తరపున మౌలిక సదుపాయాలైన నీరు. కరెంటు. రోడ్లు. సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడమే కాక అభాగ్యులు అయిన ప్రజలపై ప్రభుత్వం దౌర్జన్యంగా నివాస గృహాలను యంత్రాలతో కూల్చాలని ఆలోచించడం కుయుక్తులు పడటం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని ప్రజల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం అన్యాయం అని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వద్దమాను వీరశేఖర్. పేర్కొన్నారు.

సి. కొత్తపల్లి రెవెన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 1 నుండి 90 వరకు జరిగినటువంటి భూ ఆక్రమణలపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలని ఈ భూముల నందు వ్యాపారం చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శిపీ బాలు. ఏరియా కార్యవర్గ




సభ్యులు పడిగా వెంకటరమణ. గూడూరు పెంచలయ్య. కేశవ. పొంగూరు నాగరాజు. కలసపాడు మండల కార్యదర్శి సునీల్. ఈ రిలే నిరాహార దీక్షల నందు 1.ఎస్ చిన్న మల్లేష్. 2.సి .రవి, .(3) జి . రామయ్య .(4) వై . వెంకటసుబ్బయ్య. (5) పి . చెన్నయ్య.(6) యూ . శ్రీరాములు .(7) ఎస్ .రామ సుబ్బయ్య (8) పి . చిన్న రామయ్య.(9) ఎస్ . రంగయ్య (10) పి . పాలకొండయ్య (11) ఎస్ భాను (12) ఎస్ . స్వాతి .(13) జి . వరలక్ష్మి (14) కే . శ్రీదేవి .(15) టీ .సుజాత (16) వై . జయమ్మ (17) జి . సుమతి .(18) ఎన్ ఆశా ,(19) బి బాలనాగమ్మ (20) ఎస్ నాగమ్మ. అను వారు రిలే నిరాహార దీక్షలునందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు ఉప్పలపాటి సలోమి.

# ఎలకల నివారణకు రైతులు ప్రభుత్వం అందిస్తున్న విషపు ఎర మందును సద్వినియోగం చేసుకోండి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







**పాలకోడేరు: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21, పల్లె వెలుగు**

రైతులు సామూహిక ఎలకల నివారణకు "విషపు ఎర" మందును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సామూహిక ఎలకల నివారణ కార్యక్రమాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న "విషపు ఎర"" (ఎలకల నివారణ మందు) మందును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా మందును రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈ ముందును బ్రోమాడియోలోన్, నూకలు, వంట నూనె మిశ్రమముతో తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు రెండు, మూడు గ్రాములు చొప్పున విషపుఎర మందును పొట్లాలుగా కట్టి రైతులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు 1,120 కేజీల బ్రోమాడియోలోన్ మందును సరఫరా చేయడం జరిగిందని దీనికి నూక, వంట నూనె కలిపి మిశ్రమం తయారు చేసి రెండు లక్షల ఎకరాలకు సంబంధించి 1.08 రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాలకోడేరు మండలానికి 62 కేజీలు బ్రోమాడియోలోన్ ప్రభుత్వం సరఫరా చేయడం జరిగిందని, నూకలు, వంట నూనెను పంచాయతీ లేదా కోపరేటివ్ శాఖ నుండి సేకరించి మిశ్రమాన్ని తయారు చేయడం జరుగుతుందన్నారు. పాలకోడేరు మండలంలో సుమారు 2,200 కేజీలు విషపు ఎర ముందును 14 గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 12 మండలాల్లో సామూహిక ఎలకల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. శృంగ వృక్షం గ్రామ ప్రజల తాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శృంగ వృక్షం వచ్చిన జిల్లా కలెక్టర్ ను స్థానిక మహిళలు కలిసి త్రాగునీటి సమస్య పరిష్కారానికి విన్నవించుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి, సమస్యను పరిష్కరించి శుక్రవారం సాయంత్రం లోపుగా నివేదిక అందజేయాలని ఆదేశించడం జరిగింది. సచివాలయ సిబ్బంది లక్ష్యాల మేరకు నిబద్ధతతో పని చేయాలి..లిజిల్లా కలెక్టర్ శృంగ వృక్షం గ్రామంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గ్రామ సచివాలయాల సిబ్బందితో సమావేశమై ప్రస్తుతం సిబ్బంది ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారు అని ప్రశ్నించి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందికి కేటాయించిన పనులను సకాలంలో నిబద్ధతగా పనిచేయాలని ఆదేశించారు. కార్మికులకు ప్రయోజనాలు చేకూర్చేలా అసంఘటితరంగాల్లో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి "ఈ-శ్రమ" పోర్టల్ నందు నమోదు చేయించాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ సిబ్బందితో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకునేలా పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత కలిగిన మహిళలు, బాలలు ఉండకూడదన్నారు. పేదలకు మంచి వైద్య సేవలను అందించి గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి వి.నారాయణ రావు, సహాయకులు వెంకట పావని, ఊర్మిళ, రాణి, సచివాలయాల సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది యాజమాన్య బోర్డు విజయవాడలో ఏర్పాటు రాయలసీమకు ఉరితాడే..

## -కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలి

## -ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు** :కృష్ణా? నది యాజమాన్య బోర్డును విజయవాడలో ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనపై రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా, రైతు సంఘాలు భగ్గుమన్నాయి. పట్టిసీమ ద్వారా కృష్ణా? డెల్టాకు నీరందించేటప్పుడు ఆ ప్రాంతానికి శ్రీశైలం ప్రాజెక్టుతో అనుబంధం తెగిపోయినప్పుడు కృష్ణా?నది యాజమాన్య బోర్డును శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలి. కానీ అధికార పార్టీల కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం వెనుకబడిన రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను తుంగలో తొక్కి విజయవాడలో ఏర్పాటు చేయడానికి పూనుకుంటే ఇదేమని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కేసులకు భయపడి నోరుమూసుకుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆరోపిస్తోంది. 2021 లో అప్పటి వైసిపి ప్రభుత్వం కృష్ణా? నది యాజమాన్య బోర్డును విశాఖలో ఏర్పాటు చేయాలని ప్రకటించినప్పుడు తెలుగుదేశం పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు విజయవాడ వేదికగా కర్నూలులోనే కేఅర్ఎమ్బి ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేసారని నేడు అదే తెలుగుదేశం పార్టీ అధికార పీఠం ఎక్కగానే మాటమార్చి విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఆ పార్టీ నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ నెల 9, 10 తారీఖులలో విజయవాడలో అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర?యాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష? నాయకత్వంలో అఖిలపక్ష నాయకులు జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడుని కలిసి కేఅర్ఎమ్బి ని కర్నూలులో ఏర్పాటు చేయకపోతే రాయలసీమకు ఉరితాడు వేసినట్లేనని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేఅర్ఎమ్బి ని కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ కేవలం తమ రాజకీయ స్వార్థం కోసం విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ప్రకటనపై బొజ్జా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా? నదీ జలాల సక్రమ నీటి పంపిణీకి, కేఅర్ఎమ్బి ప్రవేశ పెట్టిన శ్రీశైలం ప్రాజెక్టు రూల్ కర్వ్ అమలు కావాలంటే కృష్ణా?నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం నంద్యాలలో మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాలు, రైతు నాయకులు నిర్వహించారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి నీటి హక్కుల వినియోగంలో పాలకుల వైఫల్యం వలన రాయలసీమ తీవ్రంగా నష్టపోతోందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం శ్రీశైలం ప్రాజెక్టుకు 1562 టీఎంసీ ల నీరు వచ్చి చేరితే సాగర్ కు హక్కు వున్న 264 టీఎంసీ ల నీరు దిగువకు వదిలి మిగిలిన నీటిని శ్రీశైలం రిజర్వాయర్ లో నిల్వ వుంచాల్సిన ప్రభుత్వం 1200 టీఎంసీ ల నీటిని దిగువకు వదిలి శ్రీశైలాన్ని ఎండగట్టి రాయలసీమ గొంతు కోసారని తీవ్రంగా విమర్శించారు. సాగర్ ఆయకట్టుకు ఎన్ని నీళ్ళివ్వాలో అన్ని నీళ్ళను మాత్రమే విద్యుత్ ఉత్పత్తి ద్వారా నీటిని విడుదల చేయాలని చట్టంలో స్పష్టంగా ఉన్నప్పటికీ చట్టాన్ని ఉల్లంఘించి వందలాది టీఎంసీ ల నీటిని దిగువకు వదలడం ఏ మేరకు సబబని, చట్టాలను గౌరవించాల్సిన ప్రభుత్వమే చట్ట ఉల్లంఘనలకు పాల్పడటాన్ని ప్రజలు హర్షించరని, ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని బొజ్జా ప్రశ్నించారు. విద్యుత్




ఉత్పత్తి పేరుతో నీటిని తరలిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ ప్రభుత్వానికి దాసోహపడుతున్నాయని ఇది కేవలం తెలంగాణలో తమ రాజకీయ అస్తిత్వం కోసం ఒక పార్టీ, ఆస్తుల భద్రత కోసం ఇంకొక పార్టీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయని ఎండగట్టారు.

కృష్ణా? జలాలలో సక్రమ నీటి పంపిణీ జరుగాలన్నా, రూల్ కర్వ్ అమలు కావాలన్నా, తెలంగాణా జల దోపిడిని నిలువరించాలన్నా కృష్ణా? నది యాజమాన్య బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలని బొజ్జా డిమాండ్ చేశారు. కేఅర్ఎమ్బి ని విజయవాడలో ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ప్రకటనపై రాయలసీమ సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతోందని, రాయలసీమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకుని కర్నూలులో ఏర్పాటు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.రాయలసీమ ప్రజాప్రతినిధులు కేఅర్ఎమ్బి ని కర్నూలులో ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేఅర్ఎమ్బి కర్నూలులో ఏర్పాటుకై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అందులో భాగంగా ఈ నెల 25 న వేలాదిమంది ప్రజలతో నంద్యాల పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని బొజ్జా ప్రకటించారు.

# గ్రామ వార్డు సచివాలయంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్- ఎంపీడీఓ.

**బేతంచెర్ల ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** గ్రామ,వార్డు సచివాలయ శాఖ రేపటినుండి అనగా మంగళవారం నుండి శుక్రవారం వరకు మన జిల్లాలో 80 గ్రామ వార్డు సచివాలయాలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్లు నిర్వహించమని గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ ఆదేశాలలో బేతంచెర్ల మండల గ్రామ, వార్డు సచివాలయాలలో ఈ డ్రైవ్ లో ముఖ్యంగా అందించే సేవలు 1) కొత్తగా జన్మించిన శిశువుల న్యూ ఆధార్ ఎన్రోల్మెంట్, 2) 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్యలో జరగ వలసిన మాండేటరీ బయోమెట్రిక్ 1(ఎంబియు1),16 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపల జరగాల్సిన మాండేటరీ బయోమెట్రిక్ 2(ఎంబియు 2).

ఈ రెండు రకాల బయోమెట్రిక్ అప్డేట్ చేసుకుంటేనే, విద్యార్థులకు నీట్ మరియు జేఈఈ పరీక్షల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లగలరు, ఈ రెండింటిలో మన జిల్లాలో సుమారు 55 వేల పైచిలుకు విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాల్సి ఉంది. కనుక ఈ స్పెషల్ డ్రైవ్ ని వినియోగించుకోవాలని బొబ్బిలి డివిజన్, డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.కిరణ్ కుమార్ తెలియజేశారు. 3) ఆధార్ మొబైల్ నెంబర్ అప్డేట్ 4) ఆధార్ అడ్రస్ లో మార్పులు చేపులు.5) ప్రతి పది సంవత్సరాలకి ప్రతి ఒక్క సిటిజెన్ కూడా చేసుకోవలసిన ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్.

మొదలకు సర్వీసులు అందజేయబడతాయని సర్వీసులు అందజేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం గమనించిన గ్రామ వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్ వారిని (9030546667/9154409480) సంప్రదించాల్సిందిగా తెలియజేసి ఉన్నారు.ప్రస్తుతం ఈ రోజు ( శనివారం) నుండి డ్రైవ్ జరుగుతున్న సచివాలయ సిబ్బంది ఫోన్ నెంబర్లను సంప్రదించి కావాల్సిన డాక్యుమెంట్లను తీసుకొని, డ్రైవింగ్ కి వెళ్లాల్సిందిగా బేతంచెర్ల మండల ప్రజాపరిషత్ అధికారి ఫజుల్ రహమాన్ బేతంచెర్ల మండల ప్రజలకు శుక్రవారం నాడు సూచించడం జరిగింది.



# శ్రీశైలం వెళ్తున్న శివ భక్తుల24గంటలు వైద్య శిబిరన్ని భక్తులు సద్వినియోగం చేసుకోండి

## నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు



**కర్నూలు పల్లె వెలుగు** ....జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు మాట్లాడుతూ శివరాత్రి పాదయాత్ర పండుగ శ్రీశైలం వెళ్తున్న శివ భక్తుల కోసం 24 గంటలు వైద్య శిబిరన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఆరోగ్య సంబంధమైన సమస్యలు వస్తే వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీశైలంలో జరిగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైల పుణ్యక్షేత్రానికి వివిధ ప్రాంతాలనుండి మరియు అధికముగా కరా?టక, మహారాష్ట్ర ప్రదేశముల నుండి భక్తులు దీక్షతో దాదాపు 600 నుంచి 800 కీ.మీ దూరము పాదయాత్ర చేస్తూ శ్రీశైలం చేరుకుంటారు. వీరందరిని మన రాష్ట్రానికి, మన జిల్లాకు అతిథులుగా భావించి వివిధ ప్రదేశాలలో అన్న దానము కార్యక్రమమును విరివిగా నిర్వహించుచున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున భక్తులకు మరియు దాతలకు ఈ క్రింద కనబరచిన ఆరోగ్య సలహాలు పాటించవలెనని కోరుతున్నాము. భక్తులకు ఆహారముతో పాటు పరిశుభ్రమైన నీటిని అందించడము మంచిది.త్రాగు నీరు కలుషితము కాకుండా చూడాలి, చెంబులు, గ్లాసులు, మగ్గులు త్రాగు నీళ్ళలో ముంచరాదు. త్రాగు నీరు శుభ్రమైన పాత్రలలో ఏర్పాటు చేసి వాటికి కుళాయి బిగించి వాడడము ద్వారానీరు కలుషితము కాదు.అవకాశము ఉన్నచో దాతల సహకారముతో మినరల్ వాటర్ పాకెట్లు అందించండ%శీ% చేయాలి. వేడి వేడి ఆహారపదర్థాములు మాత్రమే భక్తులకు వడ్డించవలెను. భోజన పదార్ధములలో నూనెలు, మసాలాలు, కారము ఎక్కువగా వాడరాదు.భోజన తయారు చేయు పాత్రలు ప్లేట్లు కాని గ్లాసులు కాని శుభ్రముగా వేడి నీళ్ళలో కడగవలెను.భోజనము తయారు చేయువారు, వడ్డించు వాళ్ళు చేతులను శుభ్రముగా సబ్బుతో కడుగుకొనవలెను. ఎండ తీవ్రతకు భక్తులు అలసిపోకుండా ఉండుట కొరకు ఉదయము 11 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు నిమ్మ రసం ం చక్కర నీళ్ళ ద్రావణము మరియు మజ్జిగలో కొద్దిగా ఉప్పు కలిపి ఇవ్వవలయును.ఎండలో నడిచే భక్తులు తలపై టోపీ కానీ టవల్ కానీ ధరించవలెను.ఈ క్రింద కనబరచిన గ్రామములో ప్రథమ చికిత్స కేంద్రము ఏర్పాటు చేయడము అయినది. కావలసిన సేవలు ఆరోగ్య కార్యకర్తల ద్వార పొందవచ్చును . 1 రేమట 2..సి. బెళగల్ 3. పోలకల్ 4. గూడూరు 5 కోడుమూరు.6. పెంచికలపాడు 7. పెద్దపాడు 8.కల్లూరు బళ్ళారి చౌరస్తా9.గార్గయపురం 10. గోకులపాడు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్. శైలేష్ , సూపర్ వైజర్ కమాల్ సాహెబ్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల నందు అంబరాన్ని అంటిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 21 పల్లె వెలుగు :** ఆదర్శ పాఠశాల నందు శుక్రవారం నాడు అంతర్జాతీయ మాతృభాష వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు మాతృభాషకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు, అంతేకాకుండా మాతృభాష ఎంతో గొప్పదని మాతృభాష నేర్చుకున్న వారు ఏ భాష అయినా ఎంతో సులువుగా నేర్చుకోగలరని తెలియజేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు శ్రీ జె కిరణ్ కుమార్, శ్రీ ఎన్ వెంకట రమణ తెలుగు గొప్పదనాన్ని గురించి తెలుగు సంస్కృతి సంప్రదాయాల గురించి పిల్లలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆసక్తిగా పాల్గొని చక్కని ఆదర్శ నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..




**ఆత్మకూరు ఫిబ్రవరి21 పల్లె వెలుగు** మండల పరిధిలోని బైర్లూటి గూడెం నందు గిరిజనులకు క్షయ నివారణ వారోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు ఆత్మకూరు టీ బీ యూనిట్ టీబీ సూపర్వైజర్ రవికుమార్ నిర్వహించారు. పౌష్టికాహార లోపం,ధూమపానం మద్యపానం, గుట్కా, కైని అలవాటు ఉన్నవారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉందని సూచించారు. క్షయ వ్యాధి అనుమానం ఉన్న వ్యక్తి బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గల ఆధునిక పరికరాలతో, ప్రైవేట్ లో 3వేల రూపాయల విలువగల గళ్ళ పరీక్షలతో క్షయ నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. క్షయవ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే తొలి దశలోనే గుర్తించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన రోగికి ఉచితంగా మందులతో పాటు పౌష్టికాహార నిమిత్తం బ్యాంక్ ఖాతా నందు ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆరు నెలల పాటు జమ చేస్తుందని తెలిపారు.సంపూర? సురక్ష కేంద్రం మేనేజర్ జబీబుల్లా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలను, కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి దీపిక, తదితరులు పాల్గొన్నారు



# క్షయ వ్యాధి పూర్తిగా నివారించవచ్చు



**సిరివెళ్ల పల్లె వెలుగు** శుక్రవారం స్థానిక కేజీబీవీ పాఠశాల యందు జిల్లా వైద్యాధికారి మరియు జిల్లా క్షయ, లెప్రసీ అధికారి సంయుక్త ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ పై విస్తృత క్షయ వ్యాధి వ్యతిరేక అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి దివ్య తెలిపారు ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణకు అవగాహనే కీలకమని తెలిపారు. క్షయ వ్యాధి వలన ఏటా లక్షలాది మంది ప్రపంచ వ్యాప్తంగా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకే టీబీ అత్యంత ప్రమాదకరంగా ఉందని గోళ్లు వెంట్రుకలు తప్ప శరీరంలో ఏ అవయవానికైనా క్షయ వ్యాధి సోకుతుందని తెలిపారు. పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే 95% క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. క్షయ వ్యాధి అంటు వ్యాధి అని గాలి ద్వారా రోగగ్రస్తుడు తుమ్మినప్పుడు దగ్గినప్పుడు వ్యాధి ఆరోగ్యవంతులకు వ్యాపిస్తుందని తెలిపారు. తొలి దశలో గుర్తించి చికిత్స అందిస్తే లక్షలాదిమంది ప్రాణాలను కాపాడుకోవచ్చు అని తెలిపారు. రోగ నిరోధక శక్తి తగ్గటం మధుమేహము పోషకాహార లోపం వృద్ధులకు పిల్లలకు,గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు కిడ్నీ సంబంధిత వ్యాది గ్రస్తులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు రెండు వారాలకు మించి దగ్గు జ్వరము నిద్రలో చెమటలు ఆకలి లేకపోవడం బరువు తగ్గటం వ్యాధి లక్షణాలని తెలిపారు. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే క్షయ వ్యాధి ప్రాణాంత కం కావచ్చని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 2030 లోగా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంఅని తెలిపారు మనదేశంలో ఒక సెకనుకు ఒకరికి టీబీ వ్యాధి సోకుతుందని రోజుకు వెయ్యి మందికి పైగా టీబీ కారణంగా మరణిస్తున్నారని తెలిపారు. పొగ త్రాగటం అతిగా మద్యం సేవించడం బొగ్గు గని కార్మికులు మురికివాడలో నివసిస్తున్న వారు గాలి వెలుతురు సరిగా లేని చోట్ల నివసించేవారికి ఊపిరితిత్తులకు సోకే కేసులు అధికమని తెలిపారు . ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా క్షయ వ్యాధినిర్ధారణ పరీక్షలు మరియు ఆరు నెలల పాటు క్షయ వ్యాధి మందులు ఉచితంగా అందిస్తారని తెలిపారు. క్షయ వ్యాధి మందులను క్రమం తప్పకుండా వాడితే క్షయ వ్యాధినిపూర్తిగా నివారించవచ్చని తెలిపారు. పుట్టిన వెంటనే పిల్లలకు బి సి జి టీకా ఇప్పించాలని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు మరియు పొగ తాగే వారికి బాడీ మాస్ ఇండెక్స్ తక్కువ ఉన్నవారికి షుగర్ పేషెంట్స్ కు అడల్ట్ బి సి జి వ్యాక్సినేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు టీబీ వ్యతిరేక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిరివెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 30 మంది టీబీ కేసులు ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యం కేంద్ర పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో 2024వ సంవత్సరము ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాలేదని టీబీ ముక్త పంచాయతీగా కామినేని పల్లె గ్రామము సెలెక్ట్ అయినట్టు తెలిపారు. 2024 గణాంకాల ప్రకారము ఏపీలో 83947 మంది మరియు నంద్యాల జిల్లాలో 2750 మందిటిబివ్యాధిగ్రస్తులు ఉన్నట్లు తెలిపారు. టీబీ వ్యాధి గ్రస్తులకు మందులతో పాటు ప్రతి నెలా 500 రూపాయలు పోషకాహార నిమిత్తము పారితోషకం అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు క్షయ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలని డాక్టర్ దివ్య సూచించారు. 2030 నాటికి క్షయవ్యాధి నిర్మూలన ప్రధాన లక్ష్యంగా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలనిపిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఇందిరా,టిబీ సూపర్వైజర్ శివ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం వేడుకలు



**నంద్యాల అగ్రికల్చర్ . ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు :**మాతృభాషలు ఒక దేశ సాంస్కృతిక వారసత్వాన్ని భాషా వైవిధ్యాన్ని పెంపొందిస్తాయి డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, ప్రముఖ కంటి వైద్యులు అన్నారు.నంద్యాల రామకృష? అటానమస్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సదస్సు ఘనంగా జరిగింది.కార్యక్రమానికి రామకృష? డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృషా?రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పట్టణం ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు వంటి మాతృభాషలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని. తల్లి భాషను గౌరవించడం మాట్లాడడం చదవడం చేయాలని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలో తెలుగు మాధ్యమంలో చదివినప్పుడు మాతృభాష పైన పట్టు ఏర్పడుతుందని చక్కగా మాట్లాడగలుగుతారని రాయగలుగుతారని అలాగే ఇంగ్లీష్ వంటి ఇతర భాషలలో కూడా రాణించగలుగుతారని అన్నారు. మన దేశము నుండి ప్రతి ఏటా కేవలం ఐదు శాతం ప్రజలు మాత్రమే ఉన్నత చదువులకు ఉపాధి కార్యక్రమాలకు విదేశాలకు వెళ్తున్నారని మిగతా 95% వారి వారి ప్రాంతాలలో స్థిరపడుతున్నారని కాబట్టి మాతృభాషలో విద్యార్థులకు చదువుకుంటే క్రమశిక్షణ దేశభక్తి భావజాలం ఏర్పడుతుందని అన్నారు. మారుతున్న కాలానికి తగిన విధంగా భాషలో కొత్తదనం వచ్చినప్పుడు ఆ భాషలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. బహుభాషా వాదం ప్రజల మధ్య అవగాహన పెంపొందించడానికి ఈ అంశాలను ప్రోత్సహించడానికి మాతృభాషల అవసరం ఎంతైనా ఉంది.మాతృభాషను ప్రేమించు పరభాషలను గౌరవించు ప్రాంతీయ భాషలలోనే సాంస్కృతిక కళారూపాలైన బుర్రకథలు చెక్కభజన కోలాటం వంటి కళా రూపాలు విస్తృతి పొందుతున్నాయని అన్నారు.కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృషా?రెడ్డి మాట్లాడుతూ మాతృభాషల పట్ల విద్యార్థులకు అభిమానం ఆదరణ ఉండాలని సాంస్కృతిక వారసత్వం కొరకు ప్రజల మధ్య అవగాహనను కలిగించడం కొరకు ప్రాంతీయ భాషలను ప్రోత్సహించడం జానపద కళారూపాలు కళలు మరుగున పడిపోకుండా కాపాడాలి అంటే తెలుగు వంటి మాతృభాషలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 6000 భాషలు ఉండేవని ఇందులో ఎన్నో భాషలు అంతరించిపోయాయని పరిస్థితులు ఇలానే ఉంటే తెలుగు వంటి మాతృభాషలు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని, విద్య ఉపాధి కోసం ఇంగ్లీషు మీడియంలో చదివిన తెలుగు వంటి కమ్మదనం అమ్మతనము కలిగిన భాషల పట్ల నిర్లక్ష్యం తగదని. విద్యా వ్యవస్థలో పాలన వ్యవస్థలో మాతృభాషలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా ప్రజలకు విద్యార్థులకు తెలుగు భాష పట్ల అభిమానం ఆప్యాయత ఉండాలని అన్నారు.



# ఢిల్లీ సీఎం రేఖా గుప్తా కు, డిప్యూటీ సిఎం పర్వేశ్ సాహెబ్ సింగ్ వర్మకు శుభాకాంక్షలు



## కొట్టె మల్లికార్జున బిజెపి యువ నాయకులు

**కర్నూలు పల్లె వెలుగు** ....ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వాన్ని బిజెపి పార్టీ చిత్తు చిత్తుగా ఓడించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం కొలువు తీరడంతో దేశ వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు .ఏపీ బిజెపి యువ నాయకులు మరియు ఢిల్లీ పూర్వ సివిల్స్ విద్యార్థి కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ 70 నియోజకవర్గాల్లో 48 సీట్లతో బిజెపి పార్టీ గెలిచి 27 సంవత్సరాల తర్వాత భారీ మెజారిటీతో భారతదేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వాన్ని స్థాపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. గతంలో ఢిల్లీ లో 2017 సంవత్సరంలో శ్రీరామ్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ లో ఏపీ ఎన్టీఆర్ కాపు విద్యోన్నతి ద్వారా సివిల్స్ ప్రిపేర్ అవ్వడం జరిగింది. తదనంతరం 2019 లో బిజెపి పార్టీలో చేరి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ,ఆరు సంవత్సరాల తర్వాత బిజెపి యువ నాయకులుగా ఢిల్లీలో బిజెపి పార్టీ నాయకులు తరుపున ప్రచారం చేయడం తో పాటు, వారి విజయంలో భాగస్వామ్యం అవ్వడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజక వర్గంలో మాజీ ముఖ్యమంత్రి సాయుబ్ సింగ్ కుమారుడు అయిన పర్వేశ్ సాహెబ్ సింగ్ వర్మ తరుపున ఏపీ బిజెపి యువ నాయకులు రాయల్ శ్రీనివాస్, రమేష్, రామకృష?, విజయ్ తో కలిసి బిజెపి మేనిఫెస్టో అంశాలను పేద మధ్య తరగతి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వినూత్న కార్యక్రమాలతో ప్రచారం చేయడం జరిగింది. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పై గెలిచి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి గా మరియు మంత్రి వర్యులుగా ప్రమాణం చేసినటువంటి పర్వేశ్ వర్మకు , అలాగే ఢిల్లీ సిఎం గా ప్రమాణ స్వీకారం చేసిన రేఖా గుప్తా కు శుభాకాంక్షలు. ఢిల్లీ ప్రమాణ స్వీకారానికి ఎన్డీఏ పాలిత 12 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాని నరేంద్ర మోడీ,



హెూం శాఖ మంత్రి అమిత్ షా, రాజనాథ్ సింగ్ తో పాటు, ఏపీ సిఎం చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి వైస్ ప్రెసిడెంట్ విషు? వర్ధన్ రెడ్డి,ఇతర కేంద్ర మంత్రులతో పాటు, అశేష ప్రజానీకం, కార్యకర్తలు, అభిమానులు హాజరవడం పట్ల బిజెపి యువ నాయకులుగా సంతోషం వ్యక్తం చేస్తున్నాను.డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా ఢిల్లీలో ప్రజా సంక్షేమం కొనసాగబడడమే కాకుండా, నరేంద్ర మోడీ సారథ్యంలో వికసిత భారత్ వికసిత ఢిల్లీ దిశగా ఢిల్లీ అడుగులు వేస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను అని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొనడం జరిగింది.

# నంద్యాల జిల్లా ప్లెమింగ్ అండ్ సానిటరీ వేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు** ):నూతనంగా నిర్మాణమైన ది నంద్యాల డిస్టిక్ ప్లెమింగ్ అండ్ సానిటరీ వేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాసులు తిరుమల ఎంటర్ప్రైజెస ఉపాధ్యక్షులు రఫీవుల్లా ఖాన్ (ఆంధ్ర సానిటరీ వేర్ ,ఉపాధ్యక్షులు ఫరూక్ ,చార్మినార్ ట్రేడర్స్ ,ఉపాధ్యక్షులు సెగు వెంకట గురు కృష? మణికంఠ హార్డ్వేర్ ,ఉపాధ్యక్షులు ముక్కు ఈశ్వర్ రెడ్డి ఎంటర్ప్రైజెస్,సెక్రటరీ ఇమ్రాన్ ఖాన్ లక్కి ఎంటర్ప్రైజెస్ జనరల్ సెక్రెటరీ నాగేంద్ర,ట్రెజరర్ బెండకాయల యూనుస్ శ్రీనివాసులు ఏకగ్రవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల లో ప్లంబింగ్ అండ్ సానిటరీ వేర్ షాప్ వారము మేము అందరం కలిసికట్టుగా నంద్యాల వాసు మేము ఎన్నో ఏళ్ల తరబడి ప్లెమింగ్ అండ్ సానిటరీ జీవన ఆధారంగా జీవనం సాగిస్తున్నాం కొందరు వ్యక్తులు మా ఒక్క ప్లెమింగ్ సానిటరీ వేరిత్ర షాప్లలో అమర్చి కస్టమర్లకు మభ్యపెట్టి మోసగిస్తున్నారు.అది మేమందరం పరికరంలో తీసుకొని ఈరోజు మేము అందరము ఒక అసోసియేషన్ నియమించుకున్నాము .నంద్యాలప్రజలు స్థానికులు షాప్ వారికి సహకరించాలని వేరేరు రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని పోస్తాయించోదని మీరు మోసపోవద్దని అన్నారు.ఉపాధ్యక్షులు రఫీవుల్లా ఖాన్ (చంద్ భాయ్ ) ఆంధ్ర సమిటరీ వేర్ మాట్లాడుతూ ప్రెసిడెంట్ శ్రీనివాసులుకి ధన్యవాదాలు తెలుపుతూ ఎలక్ట్రికల్ షాప్ లోను ప్లె వుడ్ షాప్ లోను మరియు పెయింట్ గ్రానైట్ షాప్ లోను ప్లంబింగ్ సానిటరీ వేర్స్ అమ్ముతూ ప్లంబింగ్ సానిటరీ మెటీరియల్ కు వచ్చేసరికి కస్టమర్లకు మోసం చేస్తున్నారు అన్నారు.ట్రెజరర్ యూనుస్ మాట్లాడుతూ నంద్యాలలో కన్స్ట్రక్షన్ సంబంధించిన ఎ వేరే వేరు షాపుల్లో మా సానిటరీ ప్లెమింగో అమ్మ రాదు కొత్తగా షాపులు పెట్టరాదు కొత్త వారు ఎవరైనా షాపు పెట్టాలనుకుంటే మా అసోసియేషన్ వారితో సంప్రదించి మాతో పర్మిషన్ తీసుకొని మా మా షరతురు లోబడి ఉండి మీరు నియమించుకోవాలని మేము కోరుతున్నాము.ఫరూక్ మాట్లాడుతూ ఈరోజు నిర్మాతమైన ప్లెమింగ్ అండ్ సానిటరీ వేర్ అసోసియేషన్



నిర్మించడం చాలా ఆనందంగా ఉంది మరి అలాగే ఏ షాపు వారైనా సరే మనకు వచ్చే మెటీరియల్ కాస్ట్ కు లోబడి అమ్మ రాదని అలాగా ఏ షాప్ అయినా సరే అమ్మినట్టుగా మా అసోసియేషన్ కి సమాచారం ఇచ్చి వారికి కఠినమైన చర్యలు చేపడుతామని వాళ్ల రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేపిస్తామని క్రిమినల్ కేసు నమోదు చేయిస్తామని అన్నారు . ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు అసోసియేషన్ కార్యవర్గంలో నెంబర్స్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్

**పత్తికొండ, ఫిబ్రవరి 21 పల్లె వెలుగు :** స్థానిక శ్రీ చైతన్య విద్యాసంస్థ పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పత్తికొండ డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక శ్రీ చైతన్య విద్యాసంస్థలు డాన్స్ ప్రోగ్రామ్స్ మరియు ఫ్రెషర్స్ పార్టీల పేరుతో విద్యార్థులతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఒక్కొక్క విద్యార్థితో క్లాస్ లను బట్టి 500 నుంచి 1500 వరకు వసూలు చేస్తూ విద్యార్థులపై భారం మోపుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ఫీజులు కట్టడమే భారంగా ఉంటే.. ఇలా పార్టీ ల పేరుతొ అక్రమంగా డబ్బులు వసూలు చేయడం దారుణమని, ఈ విషయంపై సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేసినా వారు స్పందించడం లేదని,తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యా సంస్థపై చర్యలు తీసుకొని విద్యార్థులతో వసూలు చేసిన డబ్బులను వెనక్కి ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి రమేష్, తాలూకా ఉపాధ్యక్షులు దస్తగిరి, ఏకానంద తదితరులు పాల్గొన్నారు.



# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం






**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు** ):శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవమును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషల వ్యాప్తిని ప్రోత్సహించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా భాషా మరియు సాంస్కృతిక సంప్రదాయాల గురించి పూర్తి అవగాహన కల్పించడానికి అంతేగాక అవగాహన, సహనము మరియు సంభాషణ ఆధారంగా సంఘీభావాన్ని ప్రేరేపించడానికి దినోత్సవాన్ని నిర్వహించాలని 1999 వ సంవత్సరము యునెస్కో ప్రకటించింది. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటిని రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనము జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలమని తెలియజేశారు. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు అయితే వాటి ప్రభావము మాతృభాషపై పడకుండా చూసుకోవాలని, మాతృభాషను పరిరక్షించుకోవాలన్నారు. మాతృభాషను కాపాడుకుంటూనే దాని ద్వారానే మిగిలిన భాషలు నేర్చుకోవడం, అనంత విజ్ఞానాన్ని పొందడం సరైన మార్గమని, ఈ కర్తవ్యాన్ని గుర్తు చేసేందుకే ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా సిహెచ్. శ్రీధర్..

**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 21 పల్లె వెలుగు** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు పరిశీలకులుగా నియమింపబడిన సిహెచ్. శ్రీధర్ శుక్రవారం ఏలూరు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎన్నికల పరిశీలకులు సిహెచ్. శ్రీధర్ కు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. గతంలో ఎన్నికల పరిశీలకులుగా నియమింపబడిన కె. సునీత స్థానంలో సిహెచ్. శ్రీధర్ ను ఎన్నికల సంఘం నియమించింది. ఎన్నికల పరిశీలకులు సిహెచ్. శ్రీధర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, సహాయ ఎన్నికల అధికారి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు.



# శిల్పా మహిళా సహకార్ మహిళల అభ్యుదయానికి కృషిచేస్తుంది

## -నాగిని రవిసింగారెడ్డి



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు :** శిల్పా సేవాసమితి ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాల్లో భాగంగా గత 13 సంవత్సరాల నుండి నిరంతరాయంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వార పేద మహిళల అభ్యుదయానికి పాటుపడుతుందని బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శిల్పా సేవ సమితి కార్యాలయంలో 160 మంది మహిళలకు 24లక్షల12వేల రూపాయల విలువలగ రుణాలను చెక్కుల రూపేణా అందజేయడం జరిగింది.ఈ సందరరేగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ...గత 13 సంవత్సరాలుగా మహిళాభ్యుదయానికి పాటుపడుతూ...నిరంతరంగా సేవలను అందిస్తున్నామని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలని అభివృద్ధి కొరకు వినియోగించాలని కోరారు. అలాగే మహిళలు విద్యావంతులైతే కుటుంబం సమాజం, దేశం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో అందించే వివిధ సేవాకార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా తిక్కస్వామి ఉరుసు మహోత్సవం

## -ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు :** నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ లో వెలసిన హరత్ సయ్యద్ షా.. తిక్కస్వామి వారి ఉరుసు మహోత్సవంలో శుక్రవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై అక్కస్వామివారికి దర్గా యందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా దర్గా కమిటీ సభ్యులు వారికి ఘనస్వాగతం పలికారు.ఈనెల 21వ తేది నుండి 24వ తేది వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న తిక్కస్వామి ఉరుసు మహోత్సవంలో భాగంగా 20వ తేది ఫకీరులచే గంధం, 21వ తేది శుక్రవారం ఉరుసు మహోత్సవం రాత్రి 7గంటలకు హాజరైన భక్తులకు అన్నదానం, 10గంటలకు కవ్వాలి, 22వ తేది రాత్రి 7గంటలకు అన్నదానం, 10గంటలకు పౌరాణిక నాటకం నిర్వహించడం జరుగుతుంది. అలాగే 23 మరియు 24 తేదీలలో స్వామి వారి జార్తలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తిక్కస్వామి దర్గా మందు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, రహంతుల్లా, రసూల్ ఆజాద్, దేవనగర్ బాష, జలీల్, పెద్ద కబీర్, చిన్న కబీర్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీ రుణాల మంజూరుకు దరఖాస్తుల పరిశీలన



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** మండలంలోని బీసీ ఓబీసీ కమ్మ కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బ్యాంక్ అధికారులు మండల పరిషత్ సిబ్బంది పరిశీలించారు.స్వయం ఉపాధి రుణాల కోసం359 మంది దరఖాస్తు తీసుకోగా249ఇంటర్వ్యూకు హాజరయ్యారని . దరఖాస్తుల అర్హులను ఎంపిక చేసి బ్యాంకు రుణాలు మంజూరు చేపడుతామని ఆయన తెలిపారు. ఇంటర్వ్యూలో విద్యార్హత కుల ధ్రువీకరణ పత్రాలు బర్త్ సర్టిఫికేట్ ఇతర పత్రాలను పరిశీలించారు. లబ్ధిదారులు సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచనలు అభిప్రాయాలను తెలియజేశారు.

# వీధికుక్కలకు యాంటీరాబీస్ వ్యాక్సిన్, బర్త్ కంట్రోల్ శస్త్రచికిత్సలు..

**ఇప్పటి వరకు మున్సిపాలిటీల పరిధిలోని**

**590 వీధికుక్కలకు శస్త్రచికిత్సలు..**

**వేసవిలో పట్టణాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి..**

**అన్నా క్యాంటీన్ నిర్వహణ సమయాన్ని తనిఖీలు చేయాలి..**

**మెరుగైన పారిశుధ్యాన్ని చేపట్టాలి..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**



**ఏలూరు, చీప్ బ్యూరో ఫిబ్రవరి, 21పల్లె వెలుగు** జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న వీధికుక్కులకు యాంటీరాబీస్ వ్యాక్సిన్, బర్త్ కంట్రోల్ శస్త్రచికిత్సలను ఏప్రిల్ మాసాంతానికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల కమీషనర్లతో పురపాలక సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నాలుగు మున్సిపాలిటీల పరిధిలో సుమారు 2వేల 400 వీధి కుక్కలను గుర్తించగా వాటిలో 45 రోజుల్లో 590 వీధి కుక్కులకు యాంటీరాబీస్ వ్యాక్సిన్, బర్త్ కంట్రోల్ శస్త్రచికిత్సలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటికి రోజువారీ 50 కుక్కలకు యాంటీరాబీస్ వ్యాక్సిన్, బర్త్ కంట్రోల్ శస్త్రచికిత్సలు చేయించి ఏప్రిల్ మాసాంతానికి పూర్తిచేయాలని ఆదేశించారు. వేసవిని ద ృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు. గ్రౌండ్ వాటర్, బోర్ వెల్స్, వాటర్ ట్యాంకులు, గోదావరి, క ృషా? కెనాల్, తమ్మిలేరు సంబంధించిన త్రాగునీటి వనరుల్లో నీటి లభ్యతను గుర్తించి త్రాగునీటి పరీక్షల నిర్వహణ, క్లోరినేషన్ తదితర అంశాలపై ద ృష్టిపెట్టాలని, అందుకు అనుగుణంగా మున్సిపాలిటీల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధంచేసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను త్రాగునీరు సమస్య లేకుండా కమీషనర్లు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇందుకు సంబంధించి ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు ఎన్ని కుళాయి కనెక్షన్స్ మంజూరుచేశారో సమాచారాన్ని ఆరా తీశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్నాక్యాంటీన్ ల వద్ద పారిశుధ్యాన్ని, అన్నాక్యాంటీన్ నిర్వహణ సమయాలను భోజనం నాణ్యతలపై తరచూ తనిఖీలు చేయాలన్నారు, ఒక్కొక్క క్యాంటీన్ కు ఇన్ చార్జీలను కేటాయించాలని వీటికి సంబంధించిన రోజువారీ నివేదికను ఫోటోల ద్వారా తమకు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్నిమున్సిపాలిటీ పరిధిలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు వెలిగేలా చూడాలని వాటికి సంబంధించిన నివేదికను రెండురోజుల్లో అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఎక్కువ జనసంచారం ఉండే ప్రదేశాల్లో ఫ్లడ్ లైట్లు పనితీరును సంబంధిత మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పారిశుద్యానికి సంబంధించిన అంశాలపై మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు సంబంధించి ఉదయం 5 గంటల కల్లా ఎఫ్ ఆర్ఎస్ ద్వారా హాజరును కమీషనర్లు పరిశీలించాలని అదే విధంగా కంటిన్యూగా 10 రోజులు హాజరు కాని పారిశుధ్య కార్మికుల వార్డులకు వెళ్లి పారిశుధ్యాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఇంటింటికి సేకరించే తడిచెత్త, పొడిచెత్త పై ప్రజలకు విరివిగా అవగాహన కల్పించాలని వ్యాపార దుకాణాల వద్ద అపరిశుభ్రంగా ఉంచితే షాపు యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, వర్మీకంపోస్టు మేనేజ్ మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, అంశాలపై దిశా నిర్దేశం చేశారు. చంటిపిల్లల ఆధార్ నమోదు, మిస్సింగ్ ఎంప్లాయి, మిస్సింగ్ సిటిజన్స్, పెండెన్సీని త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానూప్రతాప్, నూజివీడు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం కమీషనర్లు ఆర్. వెంకటరామిరెడ్డి, డి. పావని, కె.వి. రమణ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధంగా నిర్వహించాలి..

## ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు సిహెచ్. శ్రీధర్



**ఏలూరు చీప్ బ్యూరో, ఫిబ్రవరి, 21 పల్లె వెలుగు** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు సిహెచ్. శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఏలూరు విఛేసిన ఎన్నికల పరిశీలకులు సిహెచ్. శ్రీధర్ స్థానిక కలెక్టరేట్ లో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాకలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి లతో చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్ల వివరాలను తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 456 పోలింగ్ కేంద్రాల్లో 3,14,984 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. వీరిలో 1,83,347 మంది పురుషులు, 1,31,618 మంది మహిళలు, 19 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారన్నారు. ఏలూరు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాల్లో 42,282 మంది తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వీరిలో 24,704 మంది పురుషులు, 17,571 మంది మహిళలు, 7 గురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారన్నారు. ఈనెల 12వ తేదీన పివోలు, ఎపివోలు, మైక్రోఅబ్జర్వర్లకు శిక్షణ నిర్వహించామన్నారు. రెండవ విడత ఈనెల 22వ తేదీ ఉదయం 10 గం. లకు గోదావరి సమావేశ మందిరంలో పివోలు, ఎపివోలు, జోనల్, రూట్ అధికారులకు ట్రైనింగ్ పూర్తవుతుందని తెలిపారు. ఓటర్ల స్లిప్పుల పంపిణీ ప్రక్రియకూడా చేపట్టడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లను వివరించారు. ఎంసిసి, ఎఫ్ఎస్ టి, ఫ్లైయింగ్ స్క్వాడ్ లు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు సంబందించి 456 పోలింగ్ కేంద్రాలకు 1199 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశామని వాటిలో ఏలూరు జిల్లాకు సంబంధించి 66 పోలింగ్ కేంద్రాలకు 217 పెద్ద బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి సంబంధిత అధికారులంతా వారికి నిర్ధేశించిన విధుల్లో నిమగ్నమైయున్నారన్నారు. ఈనెల 27వ తేదీన పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాట్లు కూడా చేపట్టామన్నారు. ఎన్నికల నిర్వహణకు 456 పోలింగ్ కేంద్రాలకు 2,714 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఏలూరు జిల్లా పరిధిలో 66 పోలింగ్ కేంద్రాలకు 400 మంది ఎన్నికల సిబ్బందిని నియమించామన్నారు. జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలకు 66 మంది జోనల్ అధికారులను, 10 మంది రూట్ అధికారులను, 10 మంది సెక్టార్ అధికారులను నియమించామన్నారు.

# విద్యార్థులు వ్యక్తిత్వ వికాసమును పెంపొందించుకోవాలి




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శుక్రవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ వారి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత,పడకండ్ల. సుబ్రమణ్యం కె.మాధవి (నేషనల్ వైస్ ప్రెసిడెంట్ )మహేంద్ర.కోటకొండ గోపీనాథ్.తప్ప కె.కె. దామోదర్ విచ్చేశారు. కె.మాధవి మాట్లాడుతూ దినమంతా మనం చేసే పని సంతోషంగా చేయాలని ఆక్టివిటీ ద్వారా టార్గెట్ లను ఎలా జయించాలి అని తెలియజేశారు.దామోదర్ మాట్లాడుతూ పాటల ద్వారా యాక్టివిటీల ద్వారా పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు చక్కని విజయ రహస్యాలను గురించి తెలియజేశారు .గోపీనాథ్ తప్ప మాట్లాడుతూ సమయపాలన గురించి పిల్లల విజయాలకు అడ్డుగా ఉన్న సందేహాలను గురించి మరియు అలవాటు వేసనంగా మారితే పతనం ఉంటుంది అని తెలియజేశారు.మహేంద్ర కోటకొండ మాట్లాడుతూ నవభారత భావి పౌరులు నేటి విద్యార్థులే అని కథల ద్వారా పిల్లలకు అర్థమయ్యేలాగా అనేక మోటివేషనల్ విషయాలను తెలియజేశారు .వ్యక్తిత్వ వికాసమునకు సంబంధించి అనేక మంచి విషయాలను గురించి తెలియజేసి విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసమును పెంపొందించినందులకు కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత ముఖ్యఅతిథితులకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు.



# అమ్మ భాష కమ్మనైనది

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**దొర్నిపాడు ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమ్మ భాష కమ్మనైనది అంటూఅంతర్జాతీయ మాత ృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తల్లిపాల మాధుర్యం ,మాత ృభాష రమణీయం, అమ్మ భాషలో ఆనందం ,నలుగురికి పంచే కమ్మదనం ,అమ్మ నేర్పిన పలుకు తొలిమాట అని ఆయన తెలుగు కమ్మదనాన్ని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# సర్వే త్వరగా పూర్తిచేయాలి

## - ఎంపీడీవో మేరీ



**కొత్తపల్లి: పల్లె వెలుగు** గ్రామాలలో నిర్వహిస్తున్న పీ4 సర్వేను సచివాలయ సిబ్బంది వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శుక్రవారం నందికుంట, బావాపురం, దుద్యాల, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న పీ4 సర్వేను తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో భాగంగా ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సర్వేలో కుటుంబాల పూర్తి వివరాలు ఉంటాయన్నారు. ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగులున్నారా, కరెంట్, నీళ్ళ కనెక్షన్ ఉందా. సెల్ఫోన్, రేషన్కార్డు. మట్టి మిద్దెలా, గుడిసె ఉందా అన్న వివరాలను కుటుంబ పోర్టల్లో ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు. ప్రజలు ఈ సర్వేకు సహకరించాలన్నారు. సచివాలయ సిబ్బంది పక్కాగా, తప్పులు లేకుండా ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. మొత్తం మండలంలో 9026 కుటుంబాలు సర్వే చేయాల్సి ఉండగా 5420 కుటుంబాలు పూర్తిచేయడంతో 60 శాతం సర్వే పూర్తి అయిందన్నారు. మిగిలిన కుటుంబాలను త్వరగా సర్వే చేయాలని అన్నారు.



**నేడే ఇంటర్వ్యూలు** బీసీ, ఈబీసీ కులాలో స్వయం ఉపాధి రుణాల కోసం ఆన్లైన్ ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు నేడు ఎంపీడీఓ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మేరి శుక్రవారం తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు యూనియన్, స్టేట్బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలో మొత్తం 725 మంది బీసీ, ఈబీసీ కార్పోరేషన్ రుణాలకు ధరఖాస్తు చేసుకున్నారి తెలిపారు. వారు శనివారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని వెల్లడించారు.

# మరో మారు మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ నగేష్



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద మార్కెట్లో కుక్కల దాడిలో శుక్రవారం ఒక లేగ దూడ మరణించింది. ఆళ్లగడ్డకు చెందిన స్వచ్చంద సమాజ సేవకుడు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిజ్జల నగేష్ ఎంతో మాన వత్వం తో ఆవు దూడను తన స్వంత ఆటోలో తీసుకుని వెళ్లి అంతిమ సంస్కారాలు చేసి పెద్ద మనసు చాటుకున్నాడు. ఇటీవలే ఒక అనాథ మహిళకు కూడా ఆయన అంత్యక్రియలు చేసిన విష యం తెలిసిందే. బిజ్జల నగేష్ చేస్తున్న స్వఛరేద సేవను వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా గుర్తించిన తెలంగాణ లోని ఒక స్వఛరేధ సేవా సంస్థ వారు నగేష్ కు గౌరవ డాక్టరేట్ ను కూడా అందజేశారు.

# నగరంలో పకడ్బందీగా 'పీ4' సర్వే





**నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు వెల్లడి**

**రెండు రోజుల్లో 18.39 శాతం సర్వే పూర్తి**

**కర్నూలు పల్లె వెలుగు** ..... రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన, పబ్లిక్ - ప్రైవేటు - పీపుల్స్ - పార్టనర్షిప్ (పీ4) సర్వేను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని 133 సచివాలయ పరిధిలో 82,628 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉందని, శుక్రవారం సాయంత్రం నాటికి 18.39 శాతం, 15197 కుటుంబాల సర్వే పూర్తి అయిందన్నారు. స్వరా?ంధ్ర విజన్-2047 కార్యక్రమంలో భాగంగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల ఇంటి వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చి, కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యులు, సంపాదన, విద్య, వ ృత్తి, భూములు, సాంకేతిక పరికరాలు, విద్యుత్తు సౌకర్యం, గ్యాస్ కనెక్షన్, శుద్ధజల వినియోగం, బ్యాంకు ఖాతా, ఖర్చులు, అద్దె, ఆరోగ్యం, గత ఏడాది ప్రభుత్వం నుంచి పొందిన సంక్షేమ పథకాలు, వంటి వివరాలను సేకరించి, పీ4 యాప్‌లో నమోదు చేస్తారన్నారు. వాటి ఆధారంగానే సమాజంలో అట్టడుగున ఉన్న 20% మందికి, ఆర్థికంగా బలంగా ఉన్న 10 శాతం మంది చేయూతనిచ్చే కార్యక్రమం సక్రమంగా అమలు జరుగుతుందని, కావున వాస్తవ సమాచారాన్నే సచివాలయ సిబ్బందికి అందించాలని కమిషనర్ నగర ప్రజలను కోరారు. కాగ సచివాలయ సిబ్బందితో టెలికానారేన్స్ ద్వారా కమిషనర్, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? పీ4 సర్వే ప్రక్రియపై సమీక్షించారు.

# రీ సర్వే పనులు పకడ్బందీగా చేపట్టండి



**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** :భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా రీ సర్వే పనుల ప్రక్రియను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల, గ్రామస్థాయి సర్వేయర్లు, వీఆర్వోలను ఆదేశించారు. శుక్రవారం ఉయ్యాలవాడ మండలం ఎస్ కొత్తపల్లి, అల్లూరు గ్రామాలలో జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు రీఫిక్స్ అనంతరం వారం రోజులు ముందస్తుగా రైతులకు నోటీసులు జారీ చేసిన తర్వాతే రీ సర్వే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సర్వే అధికారులను ఆదేశించారు. ఎస్ కొత్తపల్లి గ్రామంలోని రైతుల పొలాల్లో నిర్వహిస్తున్న సర్వే పనుల వివరాలు అడిగి తెలుసుకుంటూ భూముల రికార్డులను, భూ కొలతలను పరిశీలించారు. పొలంలో ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ కొలతల ప్రకారం సర్వే చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 975.45 ఎకరాల విస్తీరా?నికి గాను 657.64 ఎకరాల సర్వేను ఇప్పటివరకు పూర్తి చేశామని మిగిలిన 315.76 ఎకరాల విస్తీరా?న్ని సర్వే చేయాల్సి ఉందని ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు కలెక్టర్ కు నివేదించారు. ఒక్కో గ్రామానికి 7 బ్లాక్‌లుగా విభజించి రోజుకు 20 నుంచి 25 ఎకరాలు సర్వే చేసేలా ప్రణాళిక చేశామన్నారు. మండల సర్వేయర్‌తో పాటు గ్రామ సర్వేయర్లతో రెండు టీమ్‌లుగా ఏర్పాటు చేసి రైతుల సమక్షంలో రోవర్‌తో భూ రీసర్వే చేస్తున్నామని సర్వే ఎడి కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న 315.76 ఎకరాల విస్తీర? రీ సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీసర్వే అనంతరం రైతుల భూములుకు హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే వల్ల పొలాల హద్దులను సరిచూసు కోవడమే కాక రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## హలో మాల - చలో కర్నూలు మాలల యుద్ధ గర్జన సభను విజయవంతం చేయండి.

**మల్లెల వెంకటరావు.**

**కర్నూలు పల్లె వెలుగు** .. .హలో మాల - చలో కర్నూలు మాలల యుద్ధ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 40 కోట్ల మంది షెడ్యూల్డ్ కులాల ప్రజల రాజ్యాంగ హక్కులు రక్షణలు భద్రతలను సర్వనాశనం చేయడానికి సుప్రీంకోర్టు తీర్పును షాకుగా చూపించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ వర్గీకరణ చేయాలనే ప్రయత్నాలను మానుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా హితవు పలుకుతూ తీవ్రంగా ఖండించారు. 1996 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ఎస్సీలను వర్గీకరించాలని మాలా మాదిగల మధ్య వైశ్యామ్యాలను పెంచి రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేయాలని కుట్రతో జస్టిస్ రామచంద్రరాజు వన్ మ్యాన్ కమిషన్ను నియమించారు ఆ కమిషన్ రాజ్యాంగ వ్యతిరేకమని ఆనాడు హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రభా శంకర్ మిశ్రా ఆధ్వర్యంలోని ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది మరల నేడు చంద్రబాబు నాయుడు అదే వర్గీకరణ ప్రయత్నాలను తిరిగి ప్రారంభించి రాజీవ్ రంజన్ మిశ్రా వన్ మ్యాన్ కమిషన్ ను నియమించారు ఈ కమిషన్ కు కూడా రామచంద్రరాజుకు పట్టేన గతే పడుతుందని మల్లెల వెంకట్రావు గారు హెచ్చరించారు. 2024 ఆగస్టు 1న ఏడుగురు రాజ్యాంగ న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పులో క్రిమిలేయర్ కూడా ఎస్సీ ఎస్టీలకు వర్తింపచేయాలని ఆదేశించింది అయితే ఆ తీర్పు ప్రభావం వల్ల మాల మాదిగ ఉద్యోగుల కుటుంబాలు మొత్తం రిజర్వేషన్ల నుండి వెలివేయబడతారు. నేడు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మరొక కొత్త బానిస వ్యవస్థను తయారు చేయడానికి ఈ తీర్పు నిర్దేశించింది మాదిగలను సమూలంగా నాశనం చేయటానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వం పావుగా ఉపయోగపడుతుంది ఇకనైనా మాదిగ సామాజిక వర్గం ప్రజలు వాస్తవాలను గ్రహించి ఎమ్మార్పీఎస్ ఉచ్చులో పడకుండా మాలలతో కలిసి భారత రాజ్యాంగం ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కల్పించిన

రిజర్వేషన్లను కాపాడుకోవడానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాల్సిందిగా మల్లెల వెంకట్రావు గారు పత్రికా ప్రకటన ద్వారా ఆహ్వానించారు. అందుకే ఫిబ్రవరి 23 వ తేదీ కర్నూలు సిటీ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరగబోయే మాలల యుద్ధ గర్జన సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## దేవాలయాల్లో రాజకీయాలు ఏంటి...

**బ్రహ్మోత్సవాల కరపత్రికల్లో దాతల పేర్లు**

**లేకపోవడంపై మాజీ ఎమ్మెల్యే అసహనం**

**బనగానపల్లె ఫిబ్రవరి 21పల్లె వెలుగు** దేవాలయాల్లో దేవుని పేరిట నిర్వహించే ఉత్సవాల్లో రాజకీయాలు ఏంటని బనగానపల్లె, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాగంటి ఉమామహేశ్వర స్వామి దర్శనార్థం ఆయన యాగంటి కి వచ్చారు. స్వామి వారి దర్శనానంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల తనిఖీ కోసం అక్కడికి వచ్చిన దేవాదాయ శాఖ రాయలసీమ జోనల్ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల కరపత్రికల్లో దేవాలయ అభివ ృద్ధికి క ృషి చేసిన దాతలు పేర్లు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. స్వామివారికి వెండి కవచం, కలశాలకు బంగారు తాపడం, దిగువన వాహనాల రద్దీని నియంత్రించేందుకు రోడ్డు వెడల్పు, దర్శనార్థం వచ్చి భక్తుల ఆకలిని తీర్చేందుకు నిత్య అన్నదాన సత్రాలు వంటి కార్యక్రమాలు దాతలు ఎందరో చేశారని అయితే బ్రహ్మోత్సవాల కరపత్రికల్లో వారి పేర్లను కూడా ప్రస్తావించకపోవడం దేవాలయ అభివ ృద్ధి కోసం దాతలు చేసిన క ృషి పట్ల మీరు చూపేది ఇదేనా అని ఆయనను ప్రశ్నించారు. డిప్యూటీ కమిషనర్ అందుకు సమాధానంగా బ్రహ్మోత్సవాల కర పత్రికల్లో పేర్లను ప్రోటోకాల్ ప్రకారం వేశామని, దేవాలయ అభివ ృద్ధికి పాటుపడిన దాతల పేర్లు వేయకపోవడం తప్పిదమే అన్నారు. మరోసారి ఇలా జరగకుండా చూస్తామని కాటసాని రాంభూపాల్ రెడ్డి తో అన్నారు.



## డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడిన వారికి జరిమానా.

**కర్నూలు పల్లె వెలుగు** ..... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు . పట్టుబడిన మొత్తం 12 మంది పై కేసులు నమోదు చేశారు. కర్నూలు %జీఖీజవీ% కోర్టులో హాజరు పరచారు. వీరందరికి జరిమానాలు విధించారు . డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఒకరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడ్డ 11 మంది కి ఒక్కొక్కరి పై రూ.



1000/- జరిమానా విధించారు.

## ఆర్డబ్ల్యూఎస్ స్కీములను పరిశీలించి నివేదిక అందజేయండి




**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21,పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శ ృంగవ ృక్షం ఆర్డబ్ల్యూఎస్ స్కీంలను తనిఖీ చేసిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శ ృంగ వ ృక్షం రీసర్వే గ్రామ సభకు వచ్చిన సందర్భంలో స్థానిక మహిళలు తాగునీటి సరఫరా సమస్యలపై జిల్లా కలెక్టర్ కు విన్నవించడం జరిగింది. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆర్డబ్ల్యూఎస్ స్కీములను పరిశీలించి నివేదికను అందజేయాల్సిందిగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడంతో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బివివి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులు శ ృంగవ ృక్షం గ్రామము నందు రక్షిత మంచినీటి సరఫరా పథకములను శుక్రవారం పరిశీలించి, నీటి నాణ్యతా ప్రమాణములు పరీక్షించి క్లోరినేషన్ మోతాదు పెంచవల్సిందిగాను, పైప్లైన్ల చివర స్కవర్ వాల్సు ఏర్పాటు చేయవల్సిందిగాను, చెరువులు నందు చెత్తా చెదారం బాగుచేసి పూర్తి స్థాయిలో నింపుటకు చర్యలు తీసుకోవల్సిందిగాను మరియు సిద్దయ్య కాలనీనందు పబ్లిక్ ట్యాపు ఏర్పాటు చేయుటకు కార్యదర్శి గ్రామ పంచాయితీ శ ృంగవ ృక్షం వారిని ఆదేశించియున్నారు. సమస్య శాశ్వతంగా పరిష్కారమునకు, మెయిన్ పైపులైను నుండి పైపులైను విస్తరణ చేయుటకు అంచనాలు తయారు చేయవల్సిందిగా పాలకోడేరు ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీరును ఆదేశించడం జరిగింది. ఆర్డబ్ల్యూఎస్ స్కీమ్ ల తనిఖీ సందర్భంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీరు పార్వతి, సర్పంచ్ జంగా సూరిబాబు, గ్రామపంచాయితీ సెక్రటరీ ఎ.కోదండరామయ్య పాల్గొన్నారు.



## పట్టణం మున్సిపాలిటీ పరిధిలో పందులు పట్టివేత



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, అంటు వ్యాధులు ప్రబలకుండా పందుల పట్టివేత కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది 80 పందులను పట్టుకొని శివారు ప్రాంతానికి తరలించినట్లు ఆయన తెలిపారు. స్థానిక దొమ్మరి కాలనీ, కోవెలకుంట్ల రోడ్డు, అభ్యుదయ కాలనీ తదితర వార్డులలో పందులను పట్టుకున్నట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు.

## నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమం"

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**



**కర్నూలు పల్లె వెలుగు** ....జిల్లా ఎస్పీ ఆదేశాలతో ముమ్మరంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి... జిల్లా ఎస్పీ. నూతనంగా శ్రీకారం చుట్టిన " నేను సైబర్ స్మార్ట్ " కార్యక్రమం పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకూడదని కరపత్రాలు, లఘు చిత్రాలతో వివిధ కళాశాలలు, పాఠశాలలు , పట్టణాలు, గ్రామాలలో ప్రజలకు, విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీసు స్టేషన్ పరిధులలో 118 " నేను సైబర్ స్మార్ట్ " అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలలో 7,810 మంది ప్రజలకు, విద్యార్థులకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్



**బనగానపల్లె ఫిబ్రవరి 21పల్లె వెలుగు** ఫిబ్రవరి 25 నుండి మార్చి ఒకటో తారీకు వరకు నిర్వహించబడే యాగంటి ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ రాయలసీమ జోనల్ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయమని కార్యనిర్వహణాధికారిని ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాలలో స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు క్యూ లైన్లు, భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని, ఎండలు ఎక్కువగా ఉన్నందున దర్శన కోసం నిలుచున్న భక్తులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా, తాగునీరు మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలని, క్యూ లైన్ లో నిలిచిన భక్తుల మధ్య తోపులాట జరగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు భక్తులను పర్యవేక్షిస్తూ ఉండాలని ఈవోను ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం కార్యనిర్వహణాధికారి చంద్రుడు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు సుమారు 42 50,000 మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## శారద విద్యా పీఠం పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి ని చితకబాదిన ఉపాధ్యాయురాలు

**-ఈ ఘటనపై విచారణ జరిపి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి**

**-పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ**



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలోని ఫరూక్ నగరలో ఉన్న శారద విద్యాపీఠం స్కూల్ నందు చదువుతున్న విద్యార్థి షైక్ మహమ్మద్ అజిజుల్లను టీచర్ విచక్షణారహితంగా చితకబాదిన ఘటన శుక్రవారం నాడు జరిగింది. పాఠశాలలో విద్యార్థుల పట్ల విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్న పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి,తక్షణమే ప్రభుత్వ గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు .నంద్యాల పట్టణంలో శారద విద్యాపీఠం పాఠశాలలో జరుగుతున్న ఘటనపై విద్యాశాఖ అధికారులు అలసత్యం వహించడం దారుణమని అన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి.

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 21** నందవరం మండలం నాగులదిన్నె గ్రామంలో మంత్రాలయం టాలెంట్ స్కూల్. శ్రీ రాఘవేంద్ర విద్యాపీఠం. శ్రీలక్ష్మి ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సుదర్శన్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ పాల్గొని మాట్లాడుతూ నందవరం మండలంలోని ప్రైవేట్ పాఠశాల యజమాన్యం పై మండిపడ్డారు నాగలదిన్నె గ్రామంలో మంత్రాలయం టాలెంట్ స్కూల్. శ్రీ రాఘవేంద్ర విద్యాపీఠం. శ్రీలక్ష్మి. ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూలు చేసుకుని అక్కడ చదివే విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడం సిగ్గుచేటు అన్నారు పిల్లలు యూరిన్ కు బాత్రూం కు వెళ్లాలన్న పక్కనే ఉన్నటువంటి ఏటిగడ్డకు వెళ్తున్నారని అక్కడ కొంతమంది మందుబాబులు జల్సాలు చేసి మందు బాటిల్స్ ని పగలగొట్టి వెళ్తున్నారు ఆ గాజు ముక్కలు పిల్లల కాళ్లకు గుచ్చుకొని ప్రమాదం గురవడం అక్కడ చెత్తాచెదారంలో విష పురుగుల వల్ల కూడా ప్రమాదం ఉన్నప్పటికీ స్కూల్ యజమాన్యం వాటినేమీ పట్టించుకోవడం లేదు అదే రకంగా వీటి పైన ఆరాధియాల్సిన ఎంఈఓ సుదర్శన్ రెడ్డి గారు కూడా కుర్చీ కే పరిమితమయ్యారని వారన్నారు ఇప్పటికైనా ఈ ప్రైవేట్ స్కూళ్ల పైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ ఉద్యమ కార్యచరణ నిర?యించుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు మొదలు పెడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి నరసింహులు ఉపాధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# స్టూవర్టుపురం నుంచి మొదలై.. యూనివర్సిటీ వీసీగా ఎదిగారు :ఆమె సాతుపాటి ప్రసన్న శ్రీ



విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 పల్లె వెలుగు సినిమాల్లో ఆ ఊరి పేరు మీద జోకులు వేసేవారు. సామాజికవేత్త లవణం, హేమలత తదితర ప్రముఖుల కృషి కారణంగా అక్కడుండే చాలామంది మారిపోయి, చదువుకొని ఉద్యోగాలు పొంది, ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అలాంటి ఊరి నుంచే వచ్చిన ఓ గిరిజన మహిళ తొలిసారి ఓ యూనివర్సిటీకి వీసీగా మారారు. ఆమే సాతుపాటి ప్రసన్నశ్రీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమెను రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమించారు. రాష్ట్రంలో వీసీగా నియమితురాలైన తొలి ఎరుకలి సామాజికవర్గ మహిళ ఆమే కావడం విశేషం స్టూవర్టుపురానికి చెందిన ఆమె తండ్రి ప్రసాదరావు రైల్వేలో వైద్యాధికారి. తల్లి వసుంధరాదేవి. సర్దార్ పటేల్ మహావిద్యాలయలో పీహెచ్‌డీ చేసిన ఆమె తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం మొదలుపెట్టారు. విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా రెండు దశాబ్దాలకు పైగా పని చేశారు. 'రిజర్వేషన్ అభ్యర్థులకు ఏం ప్రతిభ ఉంటుంది?' అనే చెత్త విమర్శలకు దీటుగా సమాధానమిస్తూ గిరిజనుల జీవన స్థితిగతులు, భాషలపై చేసిన పరిశోధనలు చేసి 2021లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 19 గిరిజన భాషలకు అక్షరాలు రాసి అమెరికాలో ప్రతిష్ఠాత్మక ఎన్‌డేంజరెడ్ పురస్కారాన్ని అందుకున్నారు. 125 పరిశోధన వ్యాసాలు రాశారు. ఇప్పటికి 40కి పైగా అవార్డులు అందుకున్నారు. ఆమెను యూనివర్సిటీ వీసీగా నియమించడం నిజంగా మనందరం హర్షించాల్సిన విషయం. థ్యాంక్స్ టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం : ఇందులో ఏదో పైరవీలు జరిగి ఉంటాయనే విమర్శలు ఇప్పటికే మొదలయ్యాయి. అదేంటో, దళితులు, గిరిజనులకూ, అందులోనూ స్త్రీలకు ఏ పదవులు వచ్చినా అనుమానపూరితమైన ఆలోచనలే వస్తాయి. వాళ్లకు ప్రతిభ లేదన్న ఆలోచనా, లేదనుకునే వాళ్ల ఊహలకు విరుద్ధంగా విజయాలు సాధిస్తున్నారనా?

# ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం పెంచలకోన క్షేత్రం అభివృద్ధి

## - మే నెలలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు
## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు పెంచలకోన, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 పల్లె వెలుగు ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఉదయం పెంచలకోన క్షేత్రాన్ని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష?తో కలిసి మంత్రి సందర్శించారు. వేద పండితులు, ఆలయ అధికారులు మంత్రి, ఎమ్మెల్యేకు పూర?కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారు, ఆంజనేయ స్వామిని మంత్రి, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ : పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించామని, త్వరలోనే ఆమోదింప చేసి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయి ఉన్నాయని, త్వరలోనే టీటీడీ వారితో సంప్రదించి ఈ పనులను కూడా మొదలు పెడతామని చెప్పారు. మే నెలలో జరగనున్న పెంచలకోన బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భక్తులందరికీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి గదులు, దర్శన ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వం, దాతలు, భక్తుల సహాయ సహకారాలతో పెంచలకోన క్షేత్రం అభివృద్ధికి పెద్దపేట వేస్తామని ఈ సందరరేగా మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తుందన్నారు. అన్ని




ఆలయాల్లో కూడా ఆగమ శాస్త్రాల మేరకు వేద పండితుల సూచనల మేరకు భగవంతుని కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పురాతన ఆలయాలను ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తూ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, కేశవ్ చౌదరి, అశోక్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి కోవూరు జనార్దన్ రెడ్డి, ఈవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి.





## 10 జిపిఎ సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి. పీహెచ్సీ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి. మండలాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

కేసముద్రం, ఫిబ్రవరి 21పల్లె వెలుగు : శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలోని కెజిబివి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ%, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టళ్ళ లోని నిత్యావసర సరకులను, స్టోర్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని అధికారులకు తెలిపారు. నిత్యావసర సరకుల సామాగ్రిని పంపిణీ చేసే ఏజెన్సీ నాణ్యమైన వస్తువులను మాత్రమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా విద్యార్థులందరూ 10 జిపిఎ సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. తరచుగా ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని, ఒక్కొక్క విద్యార్థి పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించి చుట్టూ పరిసరాల పరిశుభ్రత మెరుగుదల కోసం పలు సూచనలు చేశారు. ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్ష ల్యాబ్ ను పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట స్థానిక మండలాల తహసిల్దార్ లు, మెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి పరిశీలించిన ఏఐకేఎఫ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర బృందం.





## మార్కెట్ మాయాజాలంలో దివాళ తీస్తున్న రైతులు. మిర్చి కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాల కొలమానం లేకపోవడం అన్యాయం.

కేసముద్రం, ఫిబ్రవరి 21 పల్లె వెలుగు రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మార్కెట్ మాయాజాలంలో సరైన గిట్టుబాటు ధర రాక దోపిడికి గురవుతూ దివాలా తీస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతుల పంటల కొనుగోళ్ళను పరిశీలించి రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, సిబ్బందితో మార్కెట్ వసతులపై చర్చించారు. ఈ సందరరేగా పెద్దారపు రమేష్, సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు శాస్త్రీయ పద్ధతిలో ప్రమాణాలు నిర?యించకపోవడం వల్ల దళారులు వ్యాపారులు కుమ్మక్కై అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, దాంతో పెట్టిన పెట్టుబడి సైతం రాక రైతులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారని ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే మిర్చి పండించిన రైతులని, ధరలు భారీగా పడిపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాని పరిస్థితులలో మిర్చి రైతులు ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్లో సరైన మార్కెట్ ధర రావడం లేదని దోపిడీ ఎక్కువగా ఉన్నదని చాలామంది రైతులు ఖమ్మం మార్కెట్ రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. కేసముద్రం మార్కెట్లో ఈనామ్ విధానంతో పంటల కొనుగోళ్ల వల్ల రైతులకు మేలు జరుగుతుందని పాలకులు చెప్పినప్పటికీ ఆచరణలో అందుకు విరుద్ధంగా నడుస్తుందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానం అమలు అయితే ప్రభుత్వ మార్కెట్ విధానం దెబ్బతిని మార్కెట్ వ్యవస్థ పూర్తిగా కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా ఉత్పత్తి ఖర్చులు తగ్గాలన్న మార్కెట్లో కనీస వసతులు ఉండాలన్న రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యచరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సందర్శన బృందంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఓదేల రాజన్న, శ్రీనివాస్, లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.



# మాతృభాషా దినోత్సవం మాతృభాషను మర్చిపోవద్దు




పల్లె వెలుగు ఫిబ్రవరి 20 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన అమ్మ భాష కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను గుర్తుచేసుకుంటూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాధ, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, ఆదినారాయణ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగంచేసిన చరిత్ర తెలుగువారిదైతే, భాష కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర బంగ్లాదేశ్ ప్రజలదన్నారు. మతంతో సంబంధం లేకుండా బెంగాలీ అంటే బంగ్లా దేశీయులకు తమ భాష అంటే అమితమైన ప్రాణం. అధికసంఖ్యాక ప్రజలు మాట్లాడే ఈ భాషను పక్కన బెట్టి 1948 మార్చి 21న ఉర్దూను దేశానికి ఏకైక అధికారభాషగా ప్రకటించారు ఆనాటి పాలకులు. ప్రజల నిరసనలు ఉవ్వెత్తున లేచాయి. విద్యార్థులు, మేధావులు మూకుమ్మడి నిరసనలకు దిగినారు. దేశంలో అత్యధికులు మాట్లాడే బెంగాలీని అధికార భాషగా గుర్తించి, ఉర్దూను రెండో అధికార భాషగా చేసుకోవాలని వారు ఒత్తిడి చేసినారు. ప్రభుత్వం వీరి మాట వినలేదు. ఉద్యమాన్ని కర్కశంగా అణచివేయటానికి ప్రయత్నించారు. ఈ క్రమంలోనే 1952నాటికి భాషోద్యమం తీవ్ర రూపం దాల్చింది. 1952 ఫిబ్రవరి 21న భారీ ఆందోళన నిర్వహించాలని ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిర?యించారు. సర్కారు అనుమతి ఇవ్వలేదు. 144సెక్షన్ విధించింది. దాన్ని ఉల్లంఘించిన విద్యార్థులను అరెస్ట్ చేయించింది ప్రభుత్వం. అయినా ఆరోజు విద్యార్థులు వెనక్కి తగ్గలేదు. పోలీస్ వారి నిరోధకాలను దాటుకొని తూర్పు బెంగాల్ అసెంబ్లీ భవనానికి చేరుకున్నారు. అందులోకి వెళ్ళటానికి ప్రయత్నించగా, పోలీసులు కాల్పులకు తెగబడ్డారు. డజన్ల మంది విద్యార్థులు బలైనారు. ఈ మారణ కాండతో భాషోద్యమం రక్తసిక్తమైంది. ఫలితంగా ప్రభుత్వంపై స్థానికుల్లో వ్యతిరేకత తీవ్రమైంది. పాలకులు దిగివచ్చారు. 1956లో బెంగాలీని అధికార భాషగా గుర్తించినారు. ఈ విజయానికి తగిన గౌరవమిస్తూ1999 నవంబర్ 17న యునెస్కో ఓ ప్రకటన చేసి, ఫిబ్రవరి 21ని "ప్రపంచ మాతృ భాషా దినోత్సవం"గా జరుపుకోవాలని నిర?యించినది. అందుకే ఈ రోజున ప్రపంచదేశాలు వారివారి మాతృ భాషా దినోత్సవాలు జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాతృ భాష ప్రావీణ్యతను గురించి విద్యార్థులు మాట్లాడారు. వారి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందరరేగా ఈ పాఠశాల పూర్వ విద్యార్థి ఫోటోగ్రాఫర్ పురుషోత్తం, వారి తమ్ముడు హరీష్,పావని పాఠశాలకు 4 కుర్చీలు బహూకరించారు. వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో వెంకట రమణ, వెంకట లక్ష్మీ, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీ కాంత రెడ్డి,మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, బాబు, సురేష్, సంజీవరెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, మునిరాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



కొత్తపల్లి: పల్లె వెలుగు మండలంలోని ఎదురుపాడు గ్రామంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని గత 40 రోజులుగా మాల ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు, ఒంటిపూట భోజనంతో దీక్షలు చేసిన శివస్వాములు శుక్రవారం ఇరుముడితో కాలినడకన శ్రీశైల మహా క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో ఆలయ అర్చకులు పలుకురి రామలింగేశ్వర సుధాకరయ్య,పలుకురి వృద్ధీ లింగేశ్వరయ్యలు స్వామివారికి జలభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్వాములతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో 23 మంది శివస్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి తలపై ధరించి శ్రీశైలం మల్లిఖార్జున స్వామి దర్శనానికి పాదయాత్రకు బయలుదేరారు. ఈ సందరరేగా గ్రామస్థులు బాజ, భజంత్రీల మధ్య శివనామస్మరణతో వారిని గ్రామ శివారుల దాక ఊరేగింపుగా తీసుకవెళ్లారు సాగనంపారు.

# సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రారంభం



కొత్తపల్లి: పల్లె వెలుగు మండల కేంద్రంలో గ్రామపెద్దల సమక్షంలో శుక్రవారం రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రారంభం శుక్రవారం ఆలయ అర్చకుల మంత్రోశ్చరణల నడుమ జరిగింది. ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గంగావరుణాయనం, గణపతి పూజ, స్వస్తీపుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, ఎళీళీత్విగ్వరణము, మాతృకా పూజనం, యాగశాల ప్రవేశం, కలశ స్థాపనం, నవగ్రహవాస్తు, సర్వతోభద్ర మండల ప్రధాన దేవతా ఆవాహన, ఆరాధనం, జప పారాయణ, అభిషేక అర్చన, మంగళహారతీ, తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వాదం జరిగాయి. సాయంకాలం మృత్సంగ్రహణము, అంకురారోపణ, అగ్ని ప్రతిష్ఠపన, దీక్షాహోమం, గణపతి హోమం, జలాధివాసం, ప్రదోష అర్చన పూజ, జప, మంగళహారతి స్వస్తీ, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

# నూతన పింఛన్ వివరాలు పరిశీలన




కుప్పం పల్లె వెలుగు చిత్తూరు జిల్లా కుప్పం మండలం చెక్కు నత్తం పంచాయితీ సచివాలయంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మణి, ప్రత్యేక అధికారి లావణ్య ఆధ్వర్యంలో నూతన పింఛన్ అర్జీలను స్వీకరించారు. వారు మాట్లాడుతూ అర్హులందరికీ పెన్షన్ వచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కు నత్త%శీ% మణి, టిడిపి నాయకులు మునిరత్నం, కనకరాజు, బీరప్ప, తిమ్మప్ప, రాము, బాలు, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్న అధికారులు.



కేసముద్రం, ఫిబ్రవరి 21పల్లె వెలుగు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలన్న అధికారుల ఆదేశాలతో శుక్రవారం ఉప్పరపల్లి గ్రామ శివారులోని వట్టి వాగును సందర్శించి వాగు సమీపంలో ఏర్పాటు చేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు తహాశీల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ఏర్పాట్ల పరిశీలన

శ్రీశైలం ఫిబ్రవరి 21(పల్లె వెలుగు )మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా చేయబడిన ఆయా ఏర్పాట్లను (21.02.2025) కార్యనిర్వహణాధికారివారు పరిశీలించారు. దర్శనం క్యూలైన్లు, శివదీక్షా శిబిరాలు, పార్కింగు ప్రదేశాలు, 30 పడకల వైద్యశాల మొదలైన వాటిని సందర్శించారు. క్యూలైన్ పరిశీలన సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దర్శనం క్యూలైన్ నిర్వహణ ఉండాలని క్యూకాంప్లెక్స్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి అంతరాయం లేకుండా క్యూలైన్లలో నిరంతరం అల్పాహారం, మంచినీరు బిస్కెట్ల పంపిణీ ఉండా లన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. క్యూలైన్లోని నిర్దిష్ట ప్రదేశాలలో ఏర్పాటు చేయబడిన వాటర్ పాయింట్లకు నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. దివ్యాం గులకు, చంటిబిడ్డ తల్లులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్స్ లోని శౌచాలయాల శుభ్రతపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. అన్నీ శౌచాలయాలలో కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం నీటిసరఫరా ఏర్పాటు ఉండాలన్నారు.

ఆ తరువాత శివదీక్షా శిబిరాలను సందర్శిం చారు. శివదీక్షా శిబిరాల పరిశీలనలో భాగంగా పలువురు శివదీక్షాభక్తులతో సంభాషిస్తూ దేవస్థానం ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం పలు పార్కింగ్ ప్రదేశాలను సందర్శించారు. పార్కింగు ప్రదేశాలలో తగు విధంగా లైటింగు ఏర్పాట్లు ఉండాలన్నారు. తరువాత ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏర్పాటు చేయబడిన 30పడకల వైద్యశాలను పరిశీలించారు.






# హంస వాహనసేవ

శ్రీశైలం ఫిబ్రవరి 21 (పల్లె వెలుగు ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా (21.02.2025) సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు హంసవాహన సేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో హంస వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. ఈ గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య న ృత్యం, ముంబాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత న ృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక ( కరా?టక డోలు) కాళికా న ృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవన ృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు న ృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

# మహానంది మండలంలో రేపు రైతులకు విద్యుత్ సరఫరాలో మార్పులు



మహానంది ఫిబ్రవరి 21 (పల్లె వెలుగు :- మహానంది మండలం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని రైతులకు రాత్రి 12 గంటలకు నుంచి ఇచ్చే విద్యుత్ సరఫరా ప్రతి 3 గంటల ఒకసారి ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శనివారం నంద్యాలలోని 220కేవి సబ్ స్టేషన్లో మెయింటెన్స్ కారణంగా,గాజులపల్లెలో 2 ఫీడర్లు, బుక్కాపురంలో 2 ఫీడర్లు, మహానందిలో 1 ఫీడర్, తిమ్మాపురంలో 1 ఫీడర్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ విషయాన్ని రైతులు గమనించి సహకరించగలరని కోరారు.

# గుంతల రోడ్డుకు మరమ్మతులు..



మహానంది ఫిబ్రవరి 21 (పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానంది ఫారం వ్యవసాయ కళాశాల నుంచి మహానంది దేవస్థానం వరకు రోడ్డుకు శుక్రవారం అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు.మహానంది నుంచి గాజులపల్లెకు వెళ్లే రహదారిలో,స్వామి అమ్మవార్ల దర్శనానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు.భక్తుల ఇబ్బందులు ద ృష్టిలో ఉంచుకొని,ఆర్ అండ్ బీ అధికారులు గుంతల రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు.



# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్...పేద ప్రజలకు దిక్సూచి లాంటిది.



## ప్రధాని నరేంద్ర మోడీ చూపు..యువత భవిషత్తు వైపు. యువత బిజెపి ప్రభుత్వం వైపు చూస్తుంది. 11 వ బడ్జెట్ విమర్శకుల నోళ్ళు మూయించిన బడ్జెట్.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 .(పల్లె వెలుగు :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు దిక్సూచి లాంటిదని రాష్ట్ర క్రమశిక్షణా సంఘం అధ్యక్షులు పాకా సత్యనారాయణ అన్నారు.స్టేట్ బ్యాంక్ కాలనీలోని శ్రీ రామక ృష? పీజీ కళాశాల లో నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పై ప్రముఖుల,మేదావులు,పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాకా సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నంద్యాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.నవ నందుల నంద్యాల గడ్డ ఎంతో పవిత్రమైనది అన్నారు.నంద్యాల నుంచి రాష్ట్రపతి గా నీలం సంజీవరెడ్డి,ప్రధానిగా పి వి.నరసింహ రావు ప్రాతినిధ్యం వహించి భారతదేశంలో రాజకీయాలకు వేదిక చేశారన్నారు.బిజెపి ప్రభుత్వం లో ప్రధాని మోది హయంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు దిక్సూచి లాంటిదన్నారు.మోది ప్రభుత్వ హయంలో 11 బడ్జెట్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.మోది మొదటి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు అభివ ృద్ధిలో భారతదేశం 11 స్థానంలో ఉండేదన్నారు.ప్రధాని మోది పాలనలో అభివ ృద్ధి చేయడంతో 3 వ స్థానానికి చేరుకుందని అన్నారు.అభివ ృద్ధి చెందుతున్న దేశం లా పేరువచ్చిందని అన్నారు.ప్రపంచదేశాలకు మోది పెద్దన్నలా ప్రపంచదేశాలు ఆలోచిస్తున్నాయని పేర్కొన్నారు.భావితరాలకు ద ృష్టిలో పెట్టుకొని కుటుంబ పెద్దలా భారతీయుల అభివ ృద్ధికోసం ఆలోచన చేస్తున్న ఏకైక నాయకుడు మోది అన్నారు.గతంలో బడ్జెట్ కంటే 50 రేట్లు బడ్జెట్ పేదలకు ఉపయోగపడే బడ్జెట్ రూపొందించారన్నారు.నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజలను,యువత,ఉద్యోగులను ద ృష్టిలోపెట్టుకొని రూపొందించిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు కల్గిందని అన్నారు.ప్రతి కుటుంబంలో ప్రతి నెల కుటుంబసభ్యులు బడ్జెట్



రూపకల్పన చేస్తారని,ప్రధాని మోది యావత్ భారతీయుల బడ్జెట్ ను ద ృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించారన్నారు.నరేంద్ర మోదీ యువత భవిషత్తు వైపు చూస్తుంటే,యువత బిజెపి అభివ ృద్ధి వైపు చూస్తుందని అన్నారు.యువత దేశానికి సంపద స ృష్టిస్తారాన్నారు.బిజెపి ప్రభుత్వం మంచి బడ్జెట్ రూపొందించడం తో విమర్శలు చేసేవారి నోళ్ళు మూత పడ్డాయన్నారు.సామాన్య,మధ్యతరగతి ప్రజలకు ద ృష్టిలో పెట్టుకొని ఇన్ కం ట్యాక్స్ 12 లక్షలకు చేయడంతో ఉద్యోగులకు 68 శాతం వెసలుబాటు కలిగిందని పేర్కొన్నారు.పేద,మధ్య తరగతి ప్రజల జీవితాలు బాగుపడలనే ఉద్దేశంతో లక్ష కోట్ల రూపాయలు ఆదాయం తగ్గినా ప్రజల కళ్ళలో సంతోషం చూడాలన్నదే బిజెపి ప్రభుత్వ ఆశయం అన్నారు.వి.జే.కె.మూర్తి,మేడా మురళీధర్,ఇంటి ఆదినారాయణ , నిమ్మకాయల సుధాకర్ లు మాట్లాడుతూ సామాన్యులకు మెచ్చే బడ్జెట్ రూపొందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపేంద్ర రెడ్డి,లక్ష్మి ప్రసన్న, ఇనుగూరి రమేష్ బాబు,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు నంద్యాలకు బయలుదేరనున్న మహానందీశ్వరుని దంపతులు



మహానంది ఫిబ్రవరి 21 (పల్లె వెలుగు – మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు బ్రహ్మత్వం వహించుటకు శ్రీ గంగా పార్వతీ సమేత బ్రహ్మనందీశ్వర స్వామివారిని ఆహ్వానించుటకు

శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులు ఆనవాయితీ ప్రకారం నంద్యాలకు బయలుదేరి వెళ్ళనున్నారు.ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలందుకుని శనివారం సాయంత్రం 4.00 గంటలకు మహానంది క్షేత్రం నుంచి నంద్యాల పట్టణానికి బయలుదేరనున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాత ృ భాష దినోత్సవం




వేంపల్లె: అంతర్జాతీయ మాత ృభాష దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల తెలుగు శాఖ విభాగం ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య వ్యక్తగా ప్రిన్సిపాల్ డాక్టర్ యోగాంజనేయులు పాల్గొని మాట్లాడారు. మాత ృభాషకు ఆయువు పోయడం ద్వారా ఆయా జాతుల మనుగడకు దోహదం చేసినవారవుతామని తెలిపారు. అలాగే అధ్యాపకురాలు డాక్టర్ నాగలక్ష్మీదేవి మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు అమ్మపాలు ఎంత అవసరమో, ఆ బిడ్డ వికాసానికి మాత ృభాష కూడా అంతే అవసరమన్నారు. ఓ వ్యక్తి సంపూర? వికాసానికి తోడ్పడేది మాత ృభాష ఒక్కటేనన్నారు. అమ్మ ప్రేమ కన్నా తియ్యనైనది, మాత ృభాష కన్నా మధురమైనది మరోకటి లేదన్నారు. అంతేకాకుండా అధ్యాపకురాలు మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ పరభాషను ప్రేమించాలి..మాత ృభాషను గుండెల్లో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అన్న భ్రమలోనే జగన్ ఉన్నాడు




## -అసెంబ్లీకి రాకుండా జగన్నాటకాలు
## -11 సీట్లు ఇచ్చినా జగన్ వైఖరిలో మార్పు లేదు
## -వ్యవస్థలను సర్వనాశనం చేసిన జగన్ కు మాట్లాడే అర్హత లేదు
## -జగన్ వ్యవహార శైలిపై విరుచుకుపడిన మంత్రి ఫరూక్

రాజమహేంద్రవరం. ఫిబ్రవరి 21 . .(పల్లె వెలుగు ):రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేసిన జగన్ ఇంకా తాను ముఖ్యమంత్రి అనే భ్రమలోనే ఉన్నాడని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విరుచుకుపడ్డారు. శుక్రవారం రాజమహేంద్రవరం లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో అర్బన్, రూరల్ నియోజకవర్గాలకు చెందిన ముస్లిం సంఘాల నాయకులతో మంత్రి ఫరూక్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సమావేశమయ్యారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో మైనార్టీలకు జరిగిన అన్యాయం, సంక్షేమ నిధులను కేటాయించకపోగా టిడిపి ప్రభుత్వం హయాంలో విడుదల చేసిన నిధులను కూడా నిలిపివేసి వైసిపి చేసిన అరాచక చర్యలపై ముస్లిం సంఘాల నాయకులకు మంత్రి ఫరూక్ వివరించారు. ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఆ పార్టీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినా జగన్ కు, ఆ పార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వ హయాంలోనే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని 2014-2019 లో కేటాయించిన నిధులతో చేపట్టిన పలు నిర్మాణాలు చివరి దశలో ఉన్నప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ నిర్మాణాలను పూర్తి చేయకుండా మైనారిటీల సంక్షేమాన్ని అణగదొక్కిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేత ృత్వంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా బడ్జెట్లో నిధుల కేటాయింపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్న విషయాన్ని స్పష్టం చేశారు. ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. గుంటూరు మిర్చి యార్డుకు ఎన్నికల కమిషన్ నిబంధన ఉల్లంఘించి వెళ్లి షో చేసిన జగన్, తనకు భద్రత కల్పించలేదని , అధికారులను బట్టలూడదీస్తానని బెదిరించడం చూసిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ నైజం ఇంకా మారలేదని అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ అన్నారు.ముఖ్యమంత్రిగా వ్యవస్థల్ని నాశనం చేసి ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధిని మూడు దశాబ్దాల వెనక్కి నెట్టిన జగన్ ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి కూడా రాలేని స్థితిలో ఉన్నాడని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో ఆ 11 సీట్లు కూడా వైసిపికి రావని అన్నారు. మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. మైనార్టీలను ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు కార్యాచరణ బద్ధ ప్రణాళికతతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అనంతరం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ను ముస్లిం సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

# ధ్యానంతో శారీరక, మానసిక ప్రశాంతత

వేంపల్లె:




ధ్యానంతో శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని, దీంతో ఆరోగ్యవం తమైన జీవితం ఏర్పడుతుందని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆ పాఠశాల ఆవరణంలో విధ్యార్థులకు ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, లలితా పాల్గొని ధ్యానం ప్రయోజనాలు, మానసిక శాంతి, ఒత్తిడి నియంత్రణ అంశాలను విధ్యార్థులకు వివరించారు. అలాగే కరస్పాండెంట్ మాట్లాడుతూ ధ్యానం చేయడం ద్వారా తమ జీవితాల్లో కొత్త ఆశలు, ప్రేరణలు, స్ఫూర్తిని అందిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ధ్యానం పట్ల అవగాహన పెరిగి, మానసిక, శారీరక, సామాజిక ఆరోగ్యం మెరుగు పరిచేందుకు మార్గాన్ని నిరుపణ చేస్తాయని తెలిపారు.

# మండ్లేము గ్రామంలో పి4 సర్వే



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 21 పల్లె వెలుగు మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన పి 4( ప్రైవేట్ పీపుల్ పార్ట్ నరు షిఫ్) సర్వేను శుక్రవారం మండ్లేము గ్రామంలో నిర్వహించారు. గ్రామంలోని బీసీ కాలనీలో పీ4 సర్వేలో ఎంపీడీవో గోపిక ృష? పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ప్రజలకు సంఘంలో ఆర్థికంగా బలోపితమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మౌలిక సదుపాయాలు కల్పించడమే సర్వే ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ పథకాలు యధాతదముగా ఉంటాయన్నారు. ప్రజలే ఎటువంటి అపోహలకు పోకుండా సచివాలయ సిబ్బంది ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ వారికి సమాచారం అందించి సర్వేలో పాల్గొనాలని కోరారు. తమ క్లస్టర్ లోని కుటుంబాలకు సంబంధించిన 16 రకాల ప్రశ్నలు నింపవలసి ఉంటుందన్నారు . వారి లాగిన్ లో కుటుంబాలకు వివరాలు ఉంటాయి. కరెంట్ బిల్లు నీళ్లు కనెక్షన్స్ ఉన్నాయా సెల్ ఫోన్ ఉందా రేషన్ కార్డులో ఉందా ఇలానే అనేక రకాల ప్రశ్నలు సమాధానాలు చెప్పితే లాగిన్ లో మీ వివరాలు నింపుతారు. ఇంటి సభ్యుని బయోమెట్రిక్ లేదా ఓటీపీ ద్వారా సర్వే పూర్తి చేస్తారు. ఈ సర్వే మొత్తం పది రోజుల్లో పూర్తి చేయవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, బీసీ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.




# దోమల నియంత్రణ - మనందరి బాధ్యత



పులివెందుల : పులివెందుల అర్బన్ పరిధిలోని యరగుడిపల్లె లో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ ఆధ్వర్యంలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించి, ఆశా కార్యకర్తల నిర్వహిస్తున్న లార్వా సర్వే ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమములో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలి అని డాక్టర్:ఖాజా మొద్దీన్ అన్నారు. కార్యకమములో డాక్టర్: శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య కార్యకర్త నాగమణి ఆశా కార్యకర్త రాజమ్మ పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకల అభివృద్ధి- పెంపకం దారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్ కేటాయించాలి




విజయవాడ. ఫిబ్రవరి 21 . పల్లె వెలుగు గొర్రెలు, మేకల అభివ ృద్ధి- పెంపకం దారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో 2500 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 2025 మార్చి 11వ తేదీన గుంటూరులో గొర్రెల,మేకల అభివ ృద్ధి సహకార ఫెడరేషన్ కార్యాలయం ఎదుట జరిగే "ధర్నా"ను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర సమితి తరపున ముద్రించిన "కరపత్రాలను" విజయవాడలో దాసరి భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.రామాంజనేయులు,సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేలు పెంటయ్యలు విడుదల చేశారు. ఈ సందరరేగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.రామాంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు పొట్టేలు పెంటయ్య లు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మాంసం ఉత్పత్తి రంగంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న గొర్రెల,మేకల పెంపకం దారులు 2. 66 కోట్ల గొర్రెలు,మేకల సంపద కలిగి 5 లక్షల గొర్రెల పెంపందారుల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నప్పటికీ తరతరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెలు, మేకల పెంపకందారులు అన్ని రకాలుగా వివక్ష గురవుతూ పెత్తందారుల చేత అన్ని రకాలుగా అణచివేతకు గురవుతున్నప్పటికీ వీరి సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర పాలకులు తగిన శ్రద్ధ వహించకపోవడంతో తగినంత వైద్య సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో పుట్టిన 100 గొర్రె పిల్లల్లో 20 నుండి 30 శాతం చనిపోతున్నాయి. కరువు కాలాల్లో 20 నుండి 30 శాతం వరకు చనిపోతున్నాయి అడవుల్లో మేపుకోవడానికి వెళ్తున్న పెంపకం దారులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులతోనూ, పుల్లరి పేరుతోను లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ అక్రమంగా బలవంతంగా వసూలు చేస్తున్నారు. పశుసంవర్ధక అధికారులు సకాలంలో వైద్య సహాయం అందించకుండా ఘోరంగా విఫలమవుతున్నారు. నట్టల నివారణ మందులను 4సార్లు వ్యాక్సిన్ అందించడం లేదని, ఈ వ ృత్తిని కొనసాగించడానికి జాతీయ సహకార అభివ ృద్ధి సంస్థ నిధులు సకాలంలో ఇవ్వడం లేదు. గొర్రెల మేకల పెంపకం దారుల ఉపాధి నిమిత్తం తీసుకొని వచ్చిన జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం (ఎన్.ఎల్.ఎం )ద్వారా రుణాలు పొందడంలో ఉన్న నిబంధనల వల్ల నిజమైన సాధారణ గొర్రెల మేకల పెంపకం దారులకు అవసరమైన రుణ సౌకర్యం అందించడడం లో ఆచరణలో విఫలమవుతున్నది.అందుకే గొర్రెల,మేకల పెంపకం దారుల సమస్యలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకురావడానికి మార్చి 11వ తేదీన గుంటూరులో ఉన్న గొర్రెల మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్యాలయం వద్ద జరిగే "ధర్నా"ను జయప్రదం చేయాలని, ప్రధానంగా గొర్రెల మేకల అభివ ృద్ధి - పెంపకం దార్ల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 2500 కోట్ల రూపాయలు కేటాయించాలని, గొర్రెల,మేకలకు సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులను ఉచితంగా ఇప్పించాలని,గొర్రెల మేకల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని, 90 శాతం రాయితీతో ఐదు లక్షల విలువ గలిగిన యూనిట్లను ప్రతి గొర్రెల మేకల పెంపకం దారుల కుటుంబానికి అందించి జీవనోపాధి కల్పించాలని, సీజనల్ వారిగా సన్నజీవాల కు వ్యాక్సిన్ అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల విభజన నేపథ్యంలో 26 సహకార జిల్లాల యూనియన్ ఏర్పాటు చేయాలని,రాష్ట్ర జిల్లా,గ్రామస్థాయిలో తక్షణమే ఎన్నికల నిర్వహించాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి జీవాల పెంపకం దారుని కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించే పథకాన్ని తేవాలని, 50 సంవత్సరాలు పైబడిన జీవాల పెంపకం దారులకు నెలకు 5000 రూ. లు పెన్షన్ మంజూరయ్యారని,ఎన్.సీ. డీ. సి పథకాన్ని, నేషనల్ లైవ్ స్టాక్ పథకాన్ని అమలు చేసి సులభంగా తనఖా రహితముగా రుణాలు మంజూరు చేసి పేదలైన జీవాల పెంపకం దారులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఈ "ధర్నా"లో అధిక సంఖ్యలో గొర్రెల,మేకల పెంపకం దారులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ లు పాల్గొన్నారు . కె.రామాంజనేయులు,రాష్ట్ర గౌరవాధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం.9440146608.

# తీరు మారకపోతే హైడ్రాను మూసేస్తాం జాగ్రత్తా

## హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం




మీరేమన్న దోపిడి దొంగలా? సెలవు రోజుల్లో, తెల్లవారుజామున కూల్చివేతలు ఎందుకు అంటూ హైడ్రాను నిలదీసిన హైకోర్టు సెలవు రోజుల్లో కూల్చివేతలు చేయొద్దు అని ఎన్ని సార్లు చెప్పినా మీరు మారరా? రాత్రికి రాత్రి హైదరాబాద్‌ను మార్చేద్దాం అని కలలు కంటున్నారా? పత్రాలు పరిశీలించి భూయజమాన్య హక్కులు నిర?యించడానికి మీరెవరు?.. హైడ్రాకు ఉన్న అధికారాలు ఏంటో తెలుసా మీకు? పద్ధతి మార్చుకోకపోతే జీవో 99 రద్దు చేసి హైడ్రాను మూసేస్తాం జాగ్రత్తా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హెచ్చరించిన హైకోర్టు...

# పోలీస్ శాఖకు "మ్యాగి" సేవలు అభినందనీయం..!!

## పోలీస్ జాగిలం పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్

రాయచోటి , ఫిబ్రవరి 21: పల్లె వెలుగు బ్యూరో ) పోలీస్ జాగిలం "మ్యాగి" 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పలు కీలక విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడం అభినందనీయమని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ కార్యాలయంలోని వేదిక దగ్గర "మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మర్డర్లు, రేప్ లు, దొంగతనం చేసిన వారిని గుర్తించడంలో నేర్పరిగా పేరున్న జర్మన్ షెఫర్డ్ జాతికి చెందిన జాగిలం "మ్యాగి" ని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్, పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుదీరె కాలంపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ సందరరేలో కూడా సంపూర? ఆరోగ్యం తో, చురుగ్గా ఉండేలా కంటికి రెప్పలా చూసుకున్న హ్యాండ్లర్ బి.మణిగండన్ ను, (ఏ.ఆర్, హెచ్ సి. 849) జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు, మున్ముందు కూడా జాగ్రత్తగా "మ్యాగి ని" చూసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జాగిలాలతో అనుబంధం భావోద్వేగాలతో కూడుకుని ఉంటుందని ఎస్పీ తెలిపారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రశంసలు పొందడం అభినందనీయమన్నారు. నేడు పదవీవిరమణ పొందిన అన్నమయ్య జిల్లా పోలీసు జాగిలం "మ్యాగి" ఉద్యోగ సేవలు ఇలా ఉన్నాయి. 1)ఈ జాగిలం పేరు మ్యాగి. ఇది జర్మన్ షపర్డ్ జాతికి చెందినది. ఈ జాగిలం యొక్క పుట్టిన తేది (23-10-2013) దీని వయస్సు 11 సంవత్సరాలు, ఈ జాగిలం ఉద్యోగ సర్వీస్ 9 సంవత్సరాలు అయినప్పటికీ, 2 సంవత్సరాలు అదనంగా విధులు నిర్వర్తించింది. 2)ఈ జాగిలం 2014 వ సంవత్సరంలో మొయినాబాద్, హైదరాబాద్ నందు ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ వారి వద్ద ట్రాకర్ విభాగంలో 8 నెలలు శిక్షణ పొందింది. 3)ఈ జాగిలం 6 సంవత్సరాలు, చిత్తూరు జిల్లాలో విధులు నిర్వర్తించింది. 2022 లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో అన్నమయ్య జిల్లాకు బదిలీపై వచ్చి విధులు నిర్వర్తించింది. 4)ఈ జాగిలం 2015 వ సంవత్సరంలో చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం దిగువపూనేపల్లి గ్రామం నందు రేప్ మరియు మర్డర్ కేసును చేదించినందుకు గాను, అప్పటి అనంతపురం రేంజ్ డీఐజీ గారి చేతుల మీదుగా, 250/- రూపాయల క్యాస్ రివార్డ్ తీసుకోవటం జరిగింది. 5)ఈ జాగిలం రాష్ట్రస్థాయిలో రెండు సార్లు సెలెక్ట్ అయ్యి మన రాష్ట్రం తరపున ట్రాకర్ విభాగం నందు 2016వ సం,, మైసూర్ లో మరియు 2017వ సం,, చెన్నై లో ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొంది. 6)ఈ జాగిలం చిత్తూరు జిల్లాలోని తవనంపల్లి నందు మర్డర్ కేసును క్షణాల్లో చేదించి ముద్దాయిని పట్టించినందుకు గాను, అప్పటి చిత్తూరు జిల్లా ఎస్పీ "మ్యాగి ని" మెడల్ తో సన్మానించి జిల్లా పోలీసు కార్యాలయం చుట్టూ బ్యాండు మేళాలతో ఊరేగించటం జరిగింది. 7)జాగిలం మ్యాగికి 2016వ సం,, లో గణతంత్ర దినోత్సవం డాగ్ షో లో భాగంగా "మ్యాగి" యొక్క పనితనాన్ని మెచ్చుకొని అప్పటి చిత్తూరు జిల్లా కలెక్టర్ , 1 లక్ష రూపాయల చెక్కును అందించటం జరిగింది. ఈ నగదును వ ృధా చేయకుండా చిత్తూరు జిల్లా డాగ్ కెనాల్ పునరుద్ధరణకు ఉపయోగించారు. 8)ఈ జాగిలం అన్నమయ్య జిల్లా నందు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న ఓరంపాడు గ్రామంనందు జరిగిన మర్డర్ కేసును క్షణాల్లో చేదించి, పోలీసు ఉన్నతాధికారుల ప్రశంసలను పొందింది. 9)ఈ జాగిలం అన్నమయ్య జిల్లాకు బదిలీపై వచ్చిన తర్వాత, గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం సందరరేగా "డాగ్ షో" చేస్తూ.. పిల్లల కేరింతల మధ్య, చూపరులను ఆకట్టుకుంటూ అధికారుల మన్ననలు పొందింది. "మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి , ఏవో, బి.క్రిష?డు, ఆర్ఐ లు, వి.జె.రామక్రిష?, టి.జాన్ జోషఫ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, పి.రాజారమేష్, ఆర్ఎస్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియూ మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ 286 జయంతీ వేడుకలు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు ఎంతో ఆదర్శప్రాయం: ములుగుజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్.





ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 21( పల్లె వెలుగు గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రంలో ఎంతో భక్తి శ్రద్ధలతో,ఆచార సంప్రదాయా బద్ధంగా,అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ వేడుకలకు మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ గారు ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి స్థానిక మండలాన్నికి చెందిన గిరిజన బంజారా సోదరులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంస్క ృతి సాంప్రదాయాలకు ఆనాడు వారు బోధించినటువంటి బోధనలు పాటించిన ఆచార సాంప్రదాయాలు ఎంతో ప్రాముఖ్యమని బంజారా సమాజం యొక్క సంఘసంస్కర్త అని, ఆనాడు బంజారా సమాజంలో ఉన్న అపోహాలు,మూఢనమ్మకాలు రూపుమాపే విధంగా క ృషి చేశారని, బంజారా సంచార జీవన విధానంలో మార్పులు, సంస్కరణలు తీసుకువచ్చి సంచార జీవనం నుంచి స్థిర జీవన తాండ వ్యవస్థ మీద అవగాహన కల్పించి బంజారాలను తండాలలో స్థిర నివాసం ఉండే విధంగా వారి యొక్క అభివ ృద్ధికి అనేక రకాలుగా క ృషిచేసి మహెూన్నతమైన వ్యక్తి శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.

# అక్రమంగా తరలిస్తున్న 323 క్వింటాళ్ల 50 కిలోల , పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పసర పోలీసులు .....



ములుగు జిల్లా పల్లె వెలుగు గోవిందరావుపేట మండలం, ముద్దులగూడెం శివారులో, ఎస్సై కమలాకర్ , తన సిబ్బందితో , పెట్రోలింగ్ చేస్తుండగా , గుండాల నుండి మొద్దుల గూడెం వైపు, వస్తున్న లారీ, %ూ్ర16,ఎజు%6576, నెంబర్, పైన కవర్ కప్పుకొని, నిండుగా లోడుతో వస్తుండటంతో అనుమానం వచ్చిన పోలీసులు, లారీని ఆపి, తనిఖీ చేయగా, దానిలో, బియ్యం బస్తాలు ఉండటంతో, డ్రైవర్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా, తన పేరు వల్లేపు బంగారి అని, నేను కిరాయికి వెళ్తున్నాను , ఈ బియ్యం బత్తుల రాజు , లచ్చగూడెం గ్రామం ఇల్లందు అని, ఆయన గ్రామాల్లో తిరుగుతూ, తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు మహారాష్ట్రలోని నాగపూర్ లో అమ్ముతామని తెలిపారు, ఈ బియ్యం విలువ 6,47,000 రూ లు, అని తెలిపాడు, లారీని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పసర %ూ ×%, కమలాకర్ తెలిపారు ,

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశ కార్యక్రమం








ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21 పల్లె వెలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడుకోలు సమావేశం జరిగింది. ఆ సమావేశంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా గంగన్న, మాట్లాడుతూ మీరు మంచి భవిష్యత్తు కోసం చదవండి, సమాజానికి మరియు మీ తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని, ఇంటర్ అయిన తరువాత ఇక్కడ ఈ ఆవరణలో డిగ్రీ కళాశాల లో చేరండి అని చెప్పారు. మరియు తల్లి తండ్రులు లేని విద్యార్థులు ఎవరైనా వున్నా, డిగ్రీ మూడు సంవత్సరాల పాటు ఫీజులు మరియు వారికి అయ్యే ఖర్చు నేను ఇస్తాను అని చెప్పారు. అదేవిధంగా స్వంత నిధులతో 125 మంది సీనియర్ విద్యార్థులకు మార్చి 1వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం అవుతున్న సందరరేగా, వారికి ఒక ప్యాడ్ మరియు 3 పెన్నులు ఇవ్వడం జరిగింది. ఇంకా చాగలమర్రి, కందుకూరు, కస్తూరి బా, ఆదర్శ కళాశాల కు కూడా అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, సీనియర్ అధ్యాపకులు మల్లేశ్వర రెడ్డి, డిగ్రీ అధ్యాపకులు విజయ లక్ష్మి, డా.రాజు, నాగ మస్తాన్, డా.వెంకట సుబ్బయ్య, డా.జయచంద్ర , వెంకటేష్ కుమార్, కాశీ విశ్వనాథ్, స్వరూప మరియు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుని సన్నిధి లో దేవాదాయ శాఖ "ఉప కమిషనర్"

నంద్యాల జిల్లా:-పాణ్యం మండలం ప్రతినిధి:- !ఎస్. కొత్తూరు:-ఫిబ్రవరి 22 పల్లె వెలుగు
నంద్యాల జిల్లాలోని పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పి గురు ప్రసాదు శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది అర్చక బ ృందము సుబ్బ క ృష?య్య, నాగేశ్వరయ్య, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నాగలింగేశ్వర స్వామి స్వామి వార్లకు అభిషేకం అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మంటపమునందు కూడా మారరు శారువాలు విశేష వస్త్రములతో, ఘనంగా సత్కరించి ప్రసాదం వితరణ చేశారు.



